

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 2 అక్టోబర్ 2024 16 పేజీలు


# తెలంగాణ సాంస్కృతిక చిహ్నం..
# బతుకమ్మ పండుగ..

**- తొమ్మిది రోజుల పూల సంబురం**

**- నేడు ఎంగిలి పూల బతుకమ్మ**





సూర్య-పెద్దపల్లి రూరల్

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచులంతా సంబురంగా జరుపుకునే వేడుక బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగనే బతుకమ్మ పండుగ. ఇదో పూల పండుగ.. ప్రకృతిని పూజించే పండుగ.. తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబురమే తొమ్మిది రోజుల పాటు ఆడి పాడి గౌరీ దేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే బతుకమ్మ పండుగ..

2లో..

### ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం
# వివరాలు పక్కాగా సేకరించాలి

- ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి
- రెండు పడక గదులు పంపిణీ చేయాలి
- కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార ,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి




సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలని ఆయా జిల్లా కలెక్టర్లను రెవెన్యూ, హౌసింగ్, సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, రెండు పడక గదులు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ మంగళవారం నిర్వహించారు . మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీ నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని ఒక మున్సిపల్ పట్టణం లో, గ్రామంలో కుటుంబాల వివరాలు ఇంటింటికీ తిరిగి సేకరించాలని, దీనికి నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు. సర్వే సందర్భంగా ఆయా కుటుంబాల్లో పుట్టిన, మరణించిన వారి వివరాలు (మిగతా 2లో)



## ఆధ్యాత్మిక క్షేత్రంగా వేములవాడ అభివృద్ధికి చర్యలు

సూర్య వేములవాడ

- దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్
- ఆలయ అభివృద్ధి మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై రివ్యూ

2లో..



## పూల పండుగ సంబరాలకు వేళాయె...

**- నేడు ఎంగిలిపూల బతుకమ్మ...**



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ పండుగ సంబరాలు నేటి నుండి తొమ్మిది రోజులపాటు జరగనున్నాయి. పూలతో దేవుడిని కొలిచే ఇలలో.. ఆ పూలనే దైవంగా కొలిచే ఏకైక పండుగ బతుకమ్మ. ఆ సంబరాలను ఆనందోత్సాహాలతో జరుపుకోవడం కోసం ఆడబిడ్డలు సిద్ధమయ్యారు.తెలంగాణ సంస్కృతికి ప్రతిరూపంగా వెలుగొందే ఈ పండుగ మహాలయ అమావాస్య రోజున ఎంగిలిపూల బతుకమ్మగా ప్రారంభమై తొమ్మిది రోజులు పాటు వివిధ పేర్లతో బతుకమ్మను పూజిస్తారు. తమ పసుపు, కుంకుమలు పదికాలల పాటు చల్లగా ఉండాలని కోరుతూ గౌరమ్మను తీరొక్క పూలతో, పిండివంటలతో ఆడపడుచులంతా పూజిస్తారు. పూలనే దేవతగా పూజించే బతకమ్మ పండుగకు ప్రతి పల్లె ముస్తాబయింది. అధికారులు పండుగ వేడుకలకు సర్వం సిద్ధం చేశారు.



- రంజిత్. సూర్య ఫోటోగ్రాఫర్ కరీంనగర్

# తెలంగాణా సాంస్కృతిక చిహ్నం.. బతుకమ్మపండుగ..

**సూర్య-పెద్దపల్లి రూరల్**

**తొమ్మిది రోజుల పాటు సాగే పూల ఉత్సవం బతుకమ్మ..**

ఆశ్వయుజ అమావాస్య నాడు ఎంగిలిపూల బతుకమ్మగా ప్రారంభమయ్యే సంబరాలు తొమ్మిదిరోజులపాటు సాగి సద్దుల బతుకమ్మ రోజు గౌరమ్మను సాగనంపడంతో ముగుస్తాయి. ఈ తొమ్మిది రోజుల పాటు మహిళలు చేసే హడావిడి అంతా ఇంతా కాదు. ప్రకృతిలో లభించే ప్రతి పువ్వును ఏరికోరి తెచ్చి, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, నిత్యం గౌరీదేవిని తమ ఆటపాటలతో పూజిస్తారు. అందరూ కలిసి సంతోషంగా పాటలు పాడుతూ, బతుకమ్మ ఆటలు ఆడతారు. ఒకరు పాడుతుంటే మిగతా వారంతా వారికి వంత పాడతారు. ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమయ్యే ఈ వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. పితృ అమావాస్య రోజు పెద్దలను పూజించుకుంటూ, అదే సమయంలో బతుకమ్మలను పేర్చి మహిళలు సంబరాలు జరుపుకుంటారు బతుకమ్మ పూలకు ప్రత్యేకతలెన్నో బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి ఉపయోగించే పూలకు కూడా ఒక విశేషం ఉంది. ఔషధ గుణాలు ఉన్న పువ్వులను బతుకమ్మలుగా పేర్చడం కోసం ఉపయోగిస్తారు. తంగేడు, గునుగు, బంతి, చేమంతి, కట్ల, సంపెంగ, మొల్ల, సీతమ్మ జడలు, రుద్రాక్ష, పోక బంతి, మల్లె, మందార, మరువం, పారిజాతం, కమలం, తామర, గన్నేరు గుమ్మడి, గులాబీ, పట్టుకుచ్చులు పూలతో చక్కగా బతుకమ్మలను పేర్చి బతుకమ్మ సంబరాలను జరుపుకుంటారు. బతుకమ్మ సంబరాలలో భాగంగా మహిళలు చక్కగా ముస్తాబై అత్యంత భక్తి శ్రద్ధలతో తయారుచేసిన బతుకమ్మలను తీసుకొని ఆలయాలలో, వీధులలో అందరూ గుంపుగా కూడి సంబరాలు జరుపుకుంటారు. చిన్న, పెద్ద, ముసలి, ముతక తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఈ సంబరాలలో పాలుపంచుకుంటారు. తెలంగాణ సంస్కృతిని, తెలంగాణ గ్రామీణ జీవనాన్ని ప్రతిబింబించేలా జానపదాలను పాడుతూ ఈ పండుగ జరుపుకుంటారు.

## తొమ్మిదిరోజుల బతుకమ్మ వేడుకలు .. నైవేద్యాలు

– ఎంగిలిపూల బతుకమ్మగా మొదటి రోజు ఉదయం అత్యంత భక్తి శ్రద్ధలతో బతుకమ్మలను పేర్చి పూజిస్తారు. అమ్మవారికి నైవేద్యంగా



నువ్వులు, బియ్యం పిండి, నూకలు కలిపి ప్రసాదం తయారు చేస్తారు.

– 2వ రోజు ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు అటుకుల బతుకమ్మను జరుపుకుంటారు. అటుకులు, పప్పు, బెల్లం తో నైవేద్యం తయారు చేసే అమ్మవారికి నివేదిస్తారు.

– మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మతో మహిళలు సంబరాలు చేసుకుంటారు. ముద్దపప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి గౌరీ దేవికి సమర్పిస్తారు.

– నాలుగవ రోజు నానుబియ్యం బతుకమ్మను జరుపుకుంటారు. నానబెట్టిన బియ్యం, బెల్లం ,పాలు కలిపి నైవేద్యం తయారుచేసి అమ్మవారికి నివేదించి వేడుక చేసుకుంటారు.

– ఇక ఐదవ రోజు అట్ల బతుకమ్మను జరుపుకుంటారు. ఆ రోజు అమ్మవారికి నైవేద్యంగా అట్లను, దోసెలను పెట్టి పూజిస్తారు.

– ఆరవ రోజు బతుకమ్మను జరుపుకోరు. ఆరోజు అలిగిన బతుకమ్మ పేరుతో సంబరాలకు దూరంగా ఉంటారు.

– మళ్లీ ఏడవ రోజు వేపకాయల బతుకమ్మతో వేడుక చేసుకుంటారు. వేప పండ్లలా బియ్యంపిండిని చుట్టి, వాటిని బాగా వేయించి, వాటిని నైవేద్యంగా సమర్పిస్తారు.

– 8 వ రోజు వెన్నముద్దల బతుకమ్మతో సంబరాలు జరుపుకుంటారు. ఎనిమిదవ రోజు వెన్న, నువ్వులు, బెల్లం కలిపి నైవేద్యంగా తయారుచేసి అమ్మవారికి నివేదిస్తారు.

– తొమ్మిదవ రోజు చివరగా అత్యంత ముఖ్యమైన సద్దుల బతుకమ్మ ను జరుపుకుంటారు. ఆశ్వయుజ అష్టమి నాడు,అంటే దుర్గాష్టమి నాడు ఐదు రకాల నైవేద్యాలతో సద్దుల బతుకమ్మ ను గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకుంటారు. సద్దుల బతుకమ్మ రోజు అమ్మవారికి నైవేద్యంగా పెరుగన్నం, చింతపండు పులిహోర, నిమ్మకాయ అన్నం, కొబ్బరి అన్నం, నువ్వుల అన్నం తయారు చేసి అమ్మవారికి నివేదిస్తారు.

– ఈ తొమ్మిది రోజులు అమ్మవారికి నైవేద్యం పెట్టే వాటిలో రక రకాల తృణధాన్యాలను వినియోగిస్తారు.

## బతుకమ్మను పేర్చే విధానం.. మహిళల ఆట .. నిమజ్జనం..

రాగిపళ్ళెంలో తంగేడు ఆకులు అమర్చి వాటిపై తంగేడు పూల కట్టలు పేర్చి, మధ్య మధ్యలో ఇతర పూలను వినియోగిస్తూ కలర్ ఫుల్ గా బతుకమ్మను పేరుస్తారు. ముఖ్యంగా బతుకమ్మను పేర్చడానికి తంగేడు, గునుగు, కట్ల పూలను ఎక్కువగాఉపయోగిస్తారు.

పువ్వులతో చక్కగా బతుకమ్మను త్రికోణాకారంలో పేర్చి దానిపై పసుపు తో గౌరమ్మను తయారుచేసి పెడతారు. ఇలా తయారు చేసిన బతుకమ్మను దైవంగా పూజిస్తారు. సాయంత్ర సమయంలో అందరూ తమ బతుకమ్మలను తీసుకుని, ఒక్క చోట చేరి ఆడి పాడి ఆపై బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేస్తారు.అమ్మవారికి నైవేద్యంగా పెట్టిన ప్రసాదాలను మహిళలు ఒకరికొకరు పంచుకుంటారు. ఇస్తినమ్మ వాయనం పుచ్చుకుంటినమ్మ వాయనం అంటూ పళ్లెంలో తెచ్చిన నీళ్లతో వాయినాలు ఇచ్చి పుచ్చుకుంటారు. ఈ ఊరు ఆ ఊరు అన్న తేడా లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు అంబరాన్ని తాకుతాయి. లక్షలాదిగా మహిళలు పట్టు చీరలు కట్టుకొని, పుత్తడి బొమ్మల్లా ముస్తాబై సద్దుల బతుకమ్మను జరుపుకుంటారు. పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఒక్క చోట చేరి ఆడి పాడి సంతోషంగా గడుపుతారు. ఆచారాలు, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా బతుకమ్మ పాటలు ఆచారాలు, సాంప్రదాయాలు, పద్ధతులు తెలిపేలా బతుకమ్మ పాటలను పాడతారు. బతుకమ్మ పాటలలో పురాణ, ఇతిహాస కథలు మొదలుకొని తెలంగాణ వీరుల కథలు, జానపద ఇతివృత్తాలు కూడా ఉంటాయి. ముఖ్యంగా బతుకమ్మ పాటల్లో తెలంగాణ సంస్కృతి ప్రతిబింబిస్తుంది. లిబతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాడే పాటలు మొదలుకొని ఒక్కేసి పువ్వేసి చందమామ ఒక్క జాములాయె చందమామ, కోసలాదేశుండు నుండి ఉయ్యాలో దశరథ రాముండు ఉయ్యాలో, చిత్తూ చిత్తూల బొమ్మ శివుడీ ముద్దుల గుమ్మ అంటూ పాటలు మహిళల నోటి నుండి జాలువారుతాయి. ఇంత చక్కని, అందరూ సమిష్టిగా జరుపుకునే అందమైన, అద్భుతమైన పండుగ ప్రపంచంలోనే బతుకమ్మ ఒక్కటే..

# ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలి

(మొదటి పేజి తరువాయి)

తీసుకొని ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ నెల 8 వ తేదీ వరకు ఇది పూర్తి చేయాలని, 9 వ తేదీ స్క్రూటినీ ఉంటుందని, 10 వ తేదీన రిపోర్ట్ సబ్మిషన్ ఉంటుందని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా మిగితా సర్వే పనులపై ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. అనంతరం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు ఏ ఏ జిల్లాలో ఎన్ని ఉన్నాయి? ఎన్ని పూర్తి చేశారో అడిగి తెలుసుకున్నారు. ఆయా దరఖాస్తులు నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని రెండు పడక గదులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే వెంటనే పూర్తి చేసి, త్వరలో పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 అదనంగా అందజేయనుందని తెలిపారు. సన్న, దొడ్డు వడ్ల సేకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సన్న వడ్ల లో దొడ్డు వడ్లు కలవకుండా చూసుకోవాలని, వ్యవసాయ అధికారి పరిశీలించిన తర్వాత వాటిని పంపాలని పేర్కొన్నారు. రైతులకు ఏ ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి, సీఎస్ ఆదేశించారు. కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పయ్ %తీసశీ% మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# భగవతి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్ టౌన్**

తెలంగాణ ఆడపడుచుల పండుగ బతుకమ్మ సంబరాలను స్థానిక భగవతి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. చిన్నారులు తయారు చేసిన బతుకమ్మలతో అలరించారు. వివిధ వేషధారణలతో ఎంతో ఆకట్టుకున్నారు. వైవిధ్యమైన బతుకమ్మ పాటలతో మంచి మంచి నృత్యాలతో అలరించారు. తెలంగాణ పూల పండుగ అయిన బతుకమ్మ 9 రూపాలను కూలంకషంగా ఆటపాటల రూపంలో విద్యార్థులు వివరించారు. తెలంగాణ ప్రజానికానికి ఎంతో ముఖ్యమైన బతుకమ్మ ప్రతి ఒక్కరి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. బతుకమ్మ పాటలతో చిన్నారులు మురిపించారు. మన తెలంగాణ సంస్కృతి సంద్రాయాలను ప్రతిబింబించే విధంగా బతుకమ్మ పండుగ నిలుస్తుంది. చిన్నారులు బతుకమ్మలను తయారు చేయడం చాలా ఆనందంగా ఉ ందని విద్యార్థులంతా కూడా బతుకమ్మ విశిష్టతను, పూల యొక్క గొప్పదనాన్ని వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజానికానికి రమణరావు,విజయలక్ష్మి బతుకమ్మ , దసరా శుభాకాంక్షలను తెలిపారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆహ్లాదంగా బతుకమ్మ ఆటలలో పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక క్షేత్రంగా వేములవాడ అభివృద్ధికి చర్యలు



**సూర్య వేములవాడ**

ఆధ్యాత్మిక క్షేత్రంగా వేములవాడ అభివృద్ధి అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అన్నారు. మంగళవారం వేములవాడలో పర్యటించిన దేవాదయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి చైర్మన్ గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో వేములవాడ ఆలయ విస్తరణ, అభివృద్ధి, సుందరీకరణ, మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. వేములవాడ ఆలయాన్ని చారిత్రాత్మక, సాంస్కృతిక, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు రూపొందించిన ప్రణాళికలు, చేపట్టే పనులు, వాటి స్థితిగతులు తదితరులు అంశాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీకు వివరించారు. వేములవాడకు 35 కిమి పరిసరాలలో ఉన్న కొండగట్టు, నాంపల్లి గుట్ట, సిరిసిల్ల వెంకటేశ్వర స్వామి దేవాలయం, ఇతర ఆలయాలు, కరీంనగర్ లోయర్ మ్యానేర్ డాం, ఎలగందుల ఫోర్ట్, అనంత సాగర్ వాటర్ ఫాల్స్, రామడుగు కోట మొదలగు పర్యాటక ఆధ్యాత్మిక ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ వేములవాడ పట్టణానికి ఆధ్యాత్మిక శోభ తీసుకుని వచ్చే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ అన్నారు. దేవాలయం చుట్టుపక్కల అందుబాటులో ఉన్న 36 ఎకరాల భూమి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేములవాడ రాజరాజేశ్వర ఆలయం సమీపంలో అందుబాటులో ఉన్న 36 ఎకరాల స్థలంలో వసతి గృహాలు, దేవస్థానం కార్యాలయం, పార్కింగ్ , క్యూ కాంప్లెక్స్, సాంస్కృతిక జోన్, బతుకమ్మ పండుగ నిర్వహణకు సాంస్కృతిక వేదిక, ఇతర అభివృద్ధి పనుల కోసం 275 కోట్లతో సమగ్ర ప్రణాళిక రూపోందించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ పథకంలో వేములవాడ దేవాలయం ఎంపిక కావడం జరిగిందని, ఆ నిధులను సైతం సమర్ధవంతంగా వినియో గించుకుంటూ వేములవాడ పట్టణ ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేములవాడ పట్టణంలోని బస్టాండ్, రాబోయే రైల్వే స్టేషన్ నుంచి దేవాలయానికి వచ్చే కనెక్టివిటీ రోడ్లు ఆధ్యాత్మిక శోభ ఉండేలా మాస్టర్ ప్లాన్ రూపకల్పన జరగాలని అన్నారు. మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో ఎక్కడ కూడా ఏ వర్గం ప్రజల మనోభావాలు దెబ్బతినేలా ఎటువంటి కార్యాచరణ చేపట్టవద్దని, మన ప్రాంతంలో కొనసాగుతున్న గంగా జమునా తహసిబ్ అదేవిధంగా కొనసాగేలా చూడాలని అన్నారు. వేములవాడ పట్టణంలో దేవాలయాలకు వచ్చే విధంగా అవసరమైన రోడ్లు, ప్లాట్ ఫార్మ్ , జంక్షన్ సుందరీ కరణ, లైట్ల ఏర్పాటు మొదలగు అభివృద్ధి పనులు 80 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. వేములవాడ ప్రధాన దేవాలయ అభివృద్ధి 70 కోట్లతో చేపట్టాలని, దీనికి సంబంధించి ఆధ్యాత్మికతతో కూడిన ప్రణాళికలు ముందుగా తయారు చేయాలని అన్నారు. అనంతరం పాత్రికేయులతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్లిమాట్లాడుతూ, వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తామని అన్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద సేవ ఆలయం ,దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి భక్తులకు స్వామి దర్శనం వేగంగా కల్పించేందుకు మెరుగైన వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆలయ అభివృద్ధి పనులను శృంగేరి పీఠం పండితులు భక్తుల సూచనల మేరకు చేపట్టి ముందుకు వెళ్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో వేములవాడ రాజన్న ఆలయ పరిసరాలలో కిలోమీటర్ పరిధిలో చేపట్టబోయే నిర్మాణాలపై ఇచ్చిన జీఓ 149 రద్దు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తావని అన్నారు.ఈ సమావేశంలో , సంబంధిత అధికారులు, పాల్గొన్నారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. ఈ సమావేశంలో ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, ఆలయ అధికారులు, అర్కిటెక్ బృందం ప్రతినిధులు సూర్య నారయణ మూర్తి, ఆలయ పూజారులు. తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులకు పిల్లలు సమయం కేటాయించాలి

## - వృద్ధులకు ప్రేమను పంచాలి -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వృద్ధుల కోసం వారి పిల్లలు వీలైనంత సమయాన్ని కేటాయించాలని, వారికి ప్రేమను పంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళ˘వారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రులను అనుసరిస్తూ, అనుకరిస్తూ ఉంటారని అన్నారు. అందువల్ల వృద్ధులను వారి పిల్లలు ఎలా చూసుకుంటే భవిష్యత్ తరాలు అలాగే ప్రవర్తిస్తాయని తెలిపారు. ప్రతి వ్యక్తి జీవితంలో వయసును బట్టి వారు పోషించాల్సిన పాత్ర మారుతూనే ఉంటుందని అన్నారు. వృద్ధాప్యంలోనూ పిల్లలు, ఆస్తులు వంటి విషయాలను ఆలోచించకుండా వృద్ధులు తమకోసం తాము జీవించాలని అన్నారు. వారి ఆరోగ్యాన్ని కాపాడు



కునేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యాయామం, ఆహార నియమాలు పాటించాలని సూచించారు. వృద్ధులు తమ ఆస్తులను పిల్లలకు ఇచ్చేటప్పుడు తమకంటూ కొంత ఆస్తిని తమ వద్దే ఉంచుకోవడం మంచిదని సూచించారు. ఎంతో అనుభవం ఉన్న వృద్ధులు సమాజ అభివృద్ధికి మార్గదర్శకాలను సూచించాలని కోరారు. ట్రైనీ కలెక్టర్ ప్రఫుల్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ వృద్ధాప్యంలో ప్రశాంతమైన జీవనం గడపాలని అన్నారు. వృద్ధుల పట్ల పిల్లలు ప్రేమ, వాత్సల్యం చూపాలని సూచించారు.ఆర్డీవో మహేశ్వర్ మాట్లాడుతూ వృద్ధుల సమస్యలకు సంబంధించి తమ వద్దకు వచ్చిన కేసులను ఏ సమయంలోనైనా పరిష్కరిస్తున్నామని తెలిపారు. తాము ఇచ్చిన ఉత్తర్వులను పాటించకపోతే పోలీసు చర్యకు వెనుకాడబోమని అన్నారు. ఇకనుండి ప్రతి శనివారం వయోవృద్ధుల డే కేర్ సెంటర్ లోనే వృద్ధుల కేసులను పరిష్కరిస్తామన్నారు.ఈ సందర్భంగా వృద్ధుడు రాపర్తి వెంకటేశం స్వయంగా పెన్సిల్ తో గీసిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చిత్రాన్ని కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, వయోవృద్ధుల సంఘాల బాధ్యులు సముద్రాల జనార్దన్ రావు, కేశవరెడ్డి, మోసం అంజయ్య, నసీరుద్దీన్, బండ సత్తయ్య పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్‌లో అవినీతిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని కోరుతాం

### -పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్

**సూర్య కరీంనగర్ టౌన్**



గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరీంనగర్ నగర పాలక సంస్థను పరిపాలించిన బి.ఆర్.ఎస్ నాయకులు ఇప్పుడు అదే మున్సిపల్ కార్పొరేషన్ లో అవినీతి జరుగుతుందని పత్రికల్లోకి ఎక్కడం సిగ్గుచేటు అని..మున్సిపల్ కార్పొరేషన్ లో అవినీతిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని కోరుతాం అని పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ అన్నారు.గత పది సంవత్సరాల్లో మున్సిపల్ కార్పొరేషన్ లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు మేయర్లు ఇద్దరు డిప్యూటీ మేయర్లు గా ఉన్నత పదవుల్లో కొనసాగినారు, ఈ 10 సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక్క కార్పొరేటర్ గా కూడా పాలకవర్గ సభ్యులుగా లేరు, కరీంనగర్ కార్పొరేషన్ లో అవినీతి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ పక్షాన పలుమార్లు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా చెప్తున్నాను. టిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్ మరియు ఇతర నాయకులు స్మార్ట్ సిటీ పనుల్లో కార్యాలయంలో అవినీతి జరుగుతుందని విజిలెన్స్ విచారణ కోరిన విషయంపై బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరి శంకర్ ఎందుకు స్పందించలేదో ప్రజలకు సమాధానం చెప్పాలి అని అన్నారు.

## కాకతీయ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ పట్టణంలోని 11వ డివిజన్ కట్టారాంపూర్ లో గల కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాల లో ఈరోజు బతుకమ్మ సంబరాలు చాలా ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ బతుకమ్మ పండుగ సంబురాలకు విద్యార్థినీలందరు సంప్రదాయ దుస్తులు దరించి ఆడుతూ పాడుతూ ఈ వేడుకలను విజయవంతం చేశారు. ఇట్టి వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ సతీమణి శ్రీమతి గున్నాల అర్చన అమ్మవారి విగ్రహానికి పూలమాల వేసి బతుకమ్మ వేడుకలను ప్రారంబించారు. ఈ సందర్భముగా పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ. తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక. బంధాలను, అనుబంధా లను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ. ఇదో పూల పండుగ, ప్రకృతిని పూజించే పండుగ. తొమ్మిది రోజుల పాటు ఆడి పాడి గౌరీ దేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబరం బతుకమ్మ పండుగ అని అన్నారు.పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు, తల్లిదండ్రులకు,మిత్రులకు, శ్రేయోభిలాషులకు బతుకమ్మ పండుగ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమములో పాఠశాల కరస్పాండెంట్ దంపతులు గున్నాల క్రాంతి కుమార్ ,అర్చన, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా సబ్ జూనియర్ , జూనియర్ బాక్సింగ్ కంబైన్ టోర్నమెంట్స్ అండ్ సెలక్షన్స్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్, జగిత్యాల బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తేదీ 2 -10 -24 రోజున కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సబ్ జూనియర్, జూనియర్ కంబైన్ టోర్నమెంట్స్ సెలక్షన్స్ బాలబాలికలకు పోటీలు నిర్వహించబడుతున్నాయి. ఈ పోటీలో గెలుపొందిన ప్రతిభ చూపిన బాల బాలికలు 5 -10 -2024,6 -10- 2024 తేదీల్లో జరిగే హైదరాబాదు సరూర్నగర్ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, జూనియర్ కంబైన్ టోర్నమెంట్ పోటీలకు ఎంపిక చేయబడతారు. కావున బాక్సింగ్ క్రీడాకారులు ఉదయం 8 గంటలకు అంబేద్కర్ స్టేడియంలో తమ ఒరిజినల్ ఆధార్ కార్డు ,ఒక ఫోటో డేట్ అఫ్ బర్త్ సర్టిఫికేట్ జిరాక్స్ 200 ఎంట్రీ తీసుకొని హాజరు కాగలరు .ఇతర వివరాలకు 90633 16772 ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శులు కొత్తకొండ సంపత్ కుమార్, జగిత్యాల బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ సంప్రదించగలరని చెప్పడం జరిగింది.

## బీసీలకు రాజ్యాధికారం వస్తేనే బీసీల అభివృద్ధి సాధ్యం

### - కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బీసీలకు సంఖ్యాపరంగా రాజ్యాధికారం వస్తేనే బీసీల అభివృద్ధి సాధ్యమవు తుందని కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ అన్నారు. నగరంలోని కిసాన్ నగర్ లో గల ఒక కమ్యూనిటీ హాల్లో మంగళ వారం నాయి బ్రాహ్మణ యువ గలం ఫౌండేషన్ కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ హాజరై నగర మేయర్ సునీల్ రావు తో కలిసి నాయి బ్రాహ్మణ యువ గళం ఫౌండేషన్ ను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. మొదటగా హాల్ సమీపంలో ఉన్న కాళీమాత ఆలయాన్ని సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగులకు వేద పండితులు తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వదించారు.నాయి బ్రాహ్మణ యువ గళం ఫౌండేషన్ ను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, బీసీల కొరకు బీసీ బందు దళితుల కొరకు దళిత బంధు వంటి గొప్ప కార్యక్రమాలను చేపట్టారని.. ఈ కార్యక్రమాల ద్వారా వెనుకబడిన తరగతులకు చెందిన వారు ఎంతో అభివృద్ధి చెందారని.. ముఖ్యంగా నాయి బ్రాహ్మణులు ఎన్నో ఏళ్లుగా క్షవర వృత్తి మీదనే ఆధారపడి షాపులలో పనిచేసుకునే వారని... అయితే బీసీ బందు పథకం ద్వారా నాయి బ్రాహ్మణులు సొంతంగా క్షవర శాలలను ఏర్పాటు చేసుకునేందుకు లక్ష రూపాయలను కె. సి. ఆర్. ఉచితంగా అందజేసినట్టు తెలిపారు. అదేవిధంగా నాయి బ్రాహ్మణులు యువగలం ఫౌండేషన్ పేరుతో నిర్వహించే కార్యక్రమాలు నాయి బ్రాహ్మణులకు ఎంతో మేలు చేసే విధంగా ఉన్నదని మానవ సంబంధాలు పెంపొందించుకునేందుకు , ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతగానో కృషి చేస్తాయని..వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లు నాయి బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు .

## కేంబ్రిడ్జ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

**సూర్య మానకొండూర్**



మానకొండూరు మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ పాఠశా లలో బతుకమ్మ ముందస్తు సంబరాలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థినిలు తీరక్క పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. విద్యార్థులు సాంస్కృతిక సాంప్రదాయాలు ఉట్టిపడేలా లంగా, వోని, చీరలు ధరించి వచ్చారు. తీరొ క్క పువ్వులతో పేర్చిన బతుకమ్మలు చుట్టూ తిరుగుతూ ఆడిపాడారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ దుంపటి శ్రీనివాస్, కరస్పాండెంట్ దుంప టి అంజలి మాట్లాడుతూ పండుగలు మత సామరస్యానికి ప్రతీకలని, ఐక్య తకు నిదర్శనమని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టతను తెలిపేందుకు ముందస్తుగా పాఠశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. పూలనే దేవతగా కొలిచే అపురూ పమైన పండుగ బతుకమ్మ అన్నారు. సహజ సిద్ధంగా దొరికే రంగురంగుల పూలతో బతుకమ్మను నిర్వహిస్తారని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం బతుక మ్మను ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోందని ఆయన అన్నారు. అనంతరం బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియ జేశారు.విద్యార్థిని విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొని రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో అలరింప చేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు అందించారు.ఈ వేడుకలలో ఉపాధ్యాయులు శైలజ,గీత, చందన, సువర్ణ,నర్మద,మౌనిక,బీ.శైలజ, రోజా,కే.శ్రీనివాస్,విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జిలతో విధులకు హాజరైన ఏఈవోలు

**సూర్య, హుజురాబాద్**



తమ కోర్కెలు పరిష్కరించకుండా ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు కు నిరసనగా మంగళవారం నల్ల బ్యాడ్జీలతో ఏఈవో లు విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన డిజిటల్ క్రాప్ సర్వేను క్లస్టర్ లోని ఒక ఏఈవో లు 5 - 8 గ్రామాలు ఇవ్వడం, 6000 - 10000 ఎకరాలు చేయటం కష్టతంమైనదని, డిసిఎస్ సర్వే కొరకు గ్రామ స్థాయిలో సహాయకులు నియమించాలని రాష్ట్ర వ్యవసాయ సంచాలకులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని అన్నారు. తమ పరిష్కారం చూపకుండా, ఏఈవో లపై డిసిఎస్ సర్వే కొరకు ఒత్తిడి తీసుకువస్తున్నందుకు నిరసనగా రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారులు జెఏసి పిలుపుతో ఏఈవో లు నల్ల బ్యాడ్జి లు ధరించి విధులకు హాజరైనట్లు వారు తెలిపారు.

## కాలినడకన భద్రాద్రి శ్రీ రాముడి దర్శనం

### - గ్రామస్తుల ఘన సన్మానం

**సూర్య చొప్పదండి**



సమస్త మానవాళి శ్రేయస్సు కోసం చొప్పదండి పట్టణం లోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయము నుండి భద్రాచలం శ్రీరామచంద్రమూర్తి దర్శనం కోసం చొప్పదండికి చెందిన దండే రవీందర్, తడుపునూరి రాములు ఇద్దరు కాలినడకన బయలుదేరి 11 రోజులు వ్యయ ప్రాయాసాలకు ఓర్చుకొని కాలినడకన శ్రీరామచంద్రమూర్తి దర్శనం చేసుకున్నారు.దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో క్షేమంగా చొప్పదండికి చేరుకున్న సందర్భంగా మార్కండేయ దేవాలయంలో మార్కండేయ భజన మండలి భక్తు లు, శ్రీ హనుమాన్ భజన మండలి భక్తులు,శ్రీ జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు అందరూ పాల్గొని స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చీకట్ల లచ్చయ్య,కోడూరి లక్ష్మీపతి, అనుమండ్ల సుధాకర్,భోగ హరికృష్ణ,మచ్చ రమేష్, నరసయ్య,సంతోష్, బి చంద్రమౌళి, దండే రమాదేవి, భీమనాతిని విజయ, పెంచగల రమాదేవి,జననీ దేవి,భక్తులు పాల్గొన్నారు.ఇటీవలే వీరు చొప్పదండి నుండి కాశి వరకు మహాపాదయాత్ర చేసి స్థానికుల ప్రశంసలందుకున్నారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
జగిత్యాల
బుధవారం 2 అక్టోబర్ 2024 4

# ప్రజల ప్రాణాలకైనా రక్షణ కల్పించండి

**- మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత**

**సూర్య జగిత్యాల**

అరు గ్యారంటీలు అమలు చేయకున్నా కనీసం ప్రజల ప్రాణాలకైనా రక్షణ కల్పించండి అని జగిత్యాల మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విషజ్వరాలు ప్రబలి ఓట్లేసి గెలిపించిన పాపానికి ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరుస మరణాలపై ప్రభుత్వానికి కనీసం పట్టింపు లేదన్నారు. 9 నెలలు పూర్తయినా ప్రభుత్వం పాలన మెరుగు పడలేదని, రాయికల్ మండలం అల్లీపూర్ లో 11 ఏళ్ల చిన్నారి జ్వరంతో బాధ పడుతూ చనిపోయిన ఘటన కలిచివేసిందన్నారు. డెంగ్యూ పాజిటివ్ లు వచ్చిన వైద్యులు కనీసం అందుబాటులో ఉండడం లేదని ఆరోపించారు.



బ్లీచింగ్ పౌడర్ కు బదులు సున్నం చల్లుతూ మమ అనిపించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఓట్లేసి గెలిపించిన పాపానికి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. చీమ కుట్టినట్లు లేదు అని దుయ్యబట్టారు. కేసీఆర్ పాలన లో సీజనల్ వ్యాధులపై విస్తృతంగా శానిటేషన్ ప్రక్రియను వేగవంతం చేశారని గుర్తు చేశారు. వానకాలం సీజన్ ముగిసిన రైతు భరోసా అందలేదు. పూర్తి స్థాయిలో రుణమాఫీ కాలేదు. అధికారులు ప్రజలకు సేవకులుగా ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్,అర్బన్ మండల అధ్యక్షుడు తుమ్మ గంగాధర్,మాజీ జెడ్పీటీసీ మహేష్,పట్టణ ప్రధానకార్యదర్శి ఆనంద్ రావు,ఉపాధ్యక్షులు వొల్లెం మల్లేశం,మాజీ ఏఎంసి చైర్మన్ శీలం ప్రియాంకప్రవీణ్,రూరల్ మండల సమన్వయ కమిటీ సభ్యులు పడిగేల గంగారెడ్డి,ఆనంద్ రావు,కౌన్సిలర్లు సమీండ్ల వాణిశ్రీనివాస్,శ్రీధర్ రెడ్డి,మహేష్ గౌడ్,అర్బన్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సంగేపు ముత్తు,అర్బన్ మండల యూత్ అధ్యక్షుడు సన్విత్ రావు,రూరల్ మండల యూత్ అధ్యక్షుడు సదానందం,ప్రధాన కార్యదర్శి బాలే చందు,పట్టణ యూత్ ఉపాధ్యక్షుడు ప్రణయ్,సెక్రటరీ నీలి ప్రతాప్,భగవాన్ రాజ్,రాయికల్ పట్టణ అధ్యక్షుడు అనిల్,మండల మహిళా అధ్యక్షురాలు స్పందన,రాయికల్ మండల సమన్వయ కమిటీ సభ్యులు బర్కం మల్లేష్,కొల్లూరి వేణు,దొంతి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ కళాశాలలో ఎన్సిసి విద్యార్థుల స్వచ్ఛతా దివస్ కార్యక్రమం

**సూర్య జగిత్యాల అర్బన్**




భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన స్వచ్ఛతా దివస్ కార్యక్ర మంలో భాగంగా 9వ తెలం గాణ బెటాలియన్ అధికారుల ఆదేశానుసారం రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మంగళవారం కళాశాల పరిసరాలను శుభ్రం చేశారు. రామకృష్ణ ప్రైమరీ పాఠశాల పరిసర మైదాన ప్రాంగణంలో పిచ్చి ముక్కలను తీసివేసి ప్లాస్టిక్ ఏరివేత కార్యక్రమం చేపట్టారు, కళాశాల చైర్మన్ యాదరామకృష్ణ మాట్లాడుతూ చెత్తను రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ వేయకుండా కేటాయించిన డబ్బాలలో వేయాలని, పట్టణాన్ని,పరిస రాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత పౌరులందరిపై ఉందని వివరించారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల మైదానంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపల్ కొక్కులరాజేందర్, పీజీ ప్రిన్సిపల్ వెంకట రమేష్, ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మునీందర్ రెడ్డి, కళాశాల ఎన్సిసి అధికారి కెప్టెన్ ఏ మారుతీ శ్రీహరి రావు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎండి అప్సర్ జె రాకేష్ విద్యార్థులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ నిర్మాణ పనులు నిలిపివేయాలి

**సూర్య మెట్‌పల్లి**




పట్టణంలోని పాత బస్టాండ్ వెల్లుల్ల రోడ్ లో నిర్మిస్తున్న బస్ షెల్టర్ పనులను నిలిపి వేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ లు అధికారులను కోరారు. ఈ మేరకు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఆర్ ఐ అక్షయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. బస్ షెల్టర్ నిర్మాణం పాత బస్టాండ్ శాస్త్రి విగ్రహం వద్ద పాత మంచి నీళ్ల బావి వద్ద నిర్మించాలని ప్రతిపాదనలు ఉన్నవని ఆ స్థలంలో బస్ షెల్టర్ నిర్మాణం చేపట్టకుండా వెల్లుల్ల రోడ్ లో ఉన్న హిందూ స్మశాన వాటిక ఆర్చి కూల్చివేయడం తో అక్కడ ఖాళీ స్థలం ఎక్కువగా ఉన్నదని ఆ స్థలంలో బస్ షెల్టర్ నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని. ఆ ప్రయత్నాలను బీ ఆర్ ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని. హిందూ స్మశాన వాటిక ఆర్చి కూల్చివేసినప్పుడు స్పందించని ఇరు పార్టీల నాయకులు బస్ షెల్టర్ నిర్మాణం పై ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారని ప్రశ్నించారు. బస్ షెల్టర్ ను పాత బస్టాండ్ శాస్త్రి విగ్రహం వద్ద నిర్మించాలని కోరారు.

## ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం.

**సూర్య జగిత్యాల**



తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కార్యాలయంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వేడుకలను రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన 46 మందిని పట్టు శాలువాలతో,మెమోంటో లు,వయోవృద్ధుల చట్టం పుస్తకాలు అందించి సన్మానించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తమ సమస్యలని సత్వరం పరిష్కరించాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.ప్రత్యేక వయోవృద్ధుల శాఖ ఏర్పాటు చేయాలన్నారు.ఏజెన్సీ తో నడుపుతున్న టోల్ ఫ్రీ నెంబర్.14567 ను రద్దుచేసి ఆ స్థానంలో సత్వరమే స్పందించే 100,104 ల వలె ప్రభుత్వ టోల్ ఫ్రీ ఏర్పాటు చేయాలని, వయోవృద్ధులకు అన్ని ఆసుపత్రుల్లోఉచిత వైద్య సేవలు అందించాలని ,హైదరాబాద్లో సీనియర్ సిటిజెన్ల భవన్ కోసం 2 ఎకరాల స్థలం కేటాయించి, నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని,అన్ని మున్సిపాలిటీల్లో వయోవృద్ధులకి డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం,కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు,పెన్షనర్స్ జిల్లా సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,సీనియర్ సిటిజెన్ల ప్రతినిధులు ఎం.డి.యాకూబ్, పబ్బా శివానందం, రాజ్ మోహన్,ఒజ్జల బుచ్చిరెడ్డి,సౌడాల కమలాకర్, సత్యనారాయణ, నారా యణ, ఎం.డి.ఎక్బాల్, సయ్యద్ యూసుఫ్,జంగిలి రామానందం,దేవర శెట్టి జనార్ధన్, ధర్మ చొక్కారావు,రాపర్తి రాజేశం, భూమయ్య, కుందునూరి అనసూయ, గంగం జలజ, కరుణ, జిల్లా, డివిజన్, మండలగ్రామాల, సీనియర్ సిటిజెన్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్, పొలాస, సోమనపల్లి, కల్లెడ, చల్గల్ గ్రామాలలో వివిధ రకాల ఫెర్టిలైజర్ షాపులని జిల్లా వ్యవసాయ అధికారి వాణి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. దానితోపాటుగా పత్తి, డ్రాగన్ ఫ్రూట్ పంటలను పరిశీలించి వాటిలో వచ్చే తెగుళ్లు చీడపీడల గురించి వాటి నివారణ చర్యల గూర్చి రైతులకు అవగాహన కల్పించారు. అలాగే సోమనపల్లిలో రైతుల మీటింగ్ ఏర్పాటు చేసి రుణమాఫీ పైన వాళ్ళ సందేహాలను తీర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ మండల ఏ ఈ ఓ లు హరీష్, రమ్య, వరుణ్, రవళి,రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోలో లో కోరుట్ల గురుకుల విద్యార్థుల ప్రతిభ

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణము లోని కల్లూరు రోడ్డు లో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచారు. గంగాధర మండలం కురిక్యాల లోని SR కాలేజీలో జరిగిన సైక్లింగ్ పోలో ఆటలోరాష్ట్రస్థాయిలో సీనియర్స్ బాయ్స్ లో మూడవ స్థానం గెలవడం జరిగింది. రాష్ట్రస్థాయిలో గెలుపొందిన విద్యార్థులను గురుకుల ప్రిన్సిపాల్ బండి బాబు, వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్, మానస లువారికిసర్టిఫికెట్లు అందజేసి షీల్డ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బండి బాబు మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ స్థాయిలో కూడా రాణించాలని విద్యార్థులను అభినందించారు. అలాగే వ్యాయామ ఉపాధ్యాయులు జగన్ ,అజయ్ లను ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## కల్లూరు లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని కల్లూరు గ్రామంలో ని ఆదర్శ మోడల్ పాఠశాలలో కస్తూరిబా గాంధీ ఉన్నత ప్రాథమిక పాఠశాలలోని బాలికలు ఉపాధ్యా యులు అందరూ దసరా సెలవుల నిమిత్తం ముందస్తుగా బతుకమ్మనిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ , ప్రధానోపాధ్యాయులు సంబరాల్లో ఉత్సాహంగా బతుకమ్మ గీతాలు ఆటపాటలతో బతుకమ్మ నిమర్జనం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో కల్లూరు తాజా మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని ఉండేడ గ్రామ తాజా మాజీ సర్పంచ్ సుధాగోని శ్రీనివాస్ లావణ్య,తండ్రి సుధా గోని రాజయ్య, గురువారం మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆనంతరం మృతుని చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు.ఆనంతరం కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సంధర్భంగా వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్, పాలకుర్తి మాజీ ఎంపీపీ వ్యాల్ల అణసూర్య రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం, పార్టీ గ్రామ అధ్యక్షుడు గంధం తిరుపతి, గంధం రవి చొప్పదండి లక్ష్మణ్, గంధం కిరణ్, విలాసాగరం శ్రీనివాస్, చిప్ప శివలింగయ్య, పందిల్ల రాజిరెడ్డి, వ్యాల్ల హరీష్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన తాపి మేస్త్రి సంఘం సభ్యులు

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని పూడూర్ గ్రామనికి చెందిన జక్కుల బాబు అనే వ్యక్తి రెండు రోజుల క్రితం అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన ఆదర్శ తాపీ మేస్త్రి సంగం సభ్యులు 5000 రూపాయలు నగదు రూపం లో వారికి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమం లో సంగం సభ్యులు ఈదురి గంగారాం, పిట్టల రాజు, అంజయ్య, మహేష్, గడ్డం నరసయ్య, శ్రీనివాస్, తిరుపతి పాల్గోన్నారు.

## ఘనంగాముందస్తుగా బతుకమ్మ సంబరాలు

**సూర్య మల్యాల**



మండలంలోని శ్రీవాగ్దేవి హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు నూతన వస్త్రాలను దర్శించి తీరొక్క పూలతో బతుకమ్మను అలంకరించారు విద్యార్థుల బతుకమ్మ కోలాటాల నృత్యాలు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నరేష్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి
బుధవారం 2 అక్టోబర్ 2024 5

# రైతులందరికి రుణమాఫీ చేయాలి
## - మాజీ మంత్రి కొప్పుల

**సూర్య-పెద్దపల్లి**

రైతులందరికీ రుణమాఫీ వర్తింప చేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా సంబంధించిన దాదాపు లక్షమంది రైతులకు రుణమాఫీ చేయాలని కలెక్టర్ ముందు నిరసన తెలిపి అనంతరం అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ ని కలిసి జిల్లా రైతుల ఆవేదనను వ్యక్తం చేసి, ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని వినతి పత్రాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అందించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఖమ్మం లో మీటింగ్ పెట్టి ఏమన్నాడని, రాష్ట్రంలో మొత్తం మంది రైతులకు రుణమాఫీ జరిగిపోయిందని, మా ప్రభుత్వం గొప్పగా చేసినమని స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారని గుర్తు చేశారు..కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పై ఇప్పుడు లెక్కకు లేని ఆంక్షలు పెడుతోందని అన్నారు. ఇది ఈ పెద్దపల్లి జిల్లా కు సంబంధించిన విషయం



కాదు.. రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రకటించింది 49 లక్షల మందికి ఎంతమందికి ఇచ్చింద్రు రుణమాఫీ 23 లక్షల 25 వేల మంది ఇచ్చింద్రు.. మిగిలిన రైతుల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు..? కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలలు గడుస్తోంది.. ఒక్క స్కీం అయిన సరిగా అమలు జరగడం లేదని గుర్తు చేసారు. హైడ్రా పేరు తో ఇండ్లను కూల కొడుతున్నావు ఇదో నీకు న్యాయమా..? నీ తప్పుడు నిర్ణయాల వల్ల ఎన్ని కుటుంబాలు రోడ్డున పడ్డారు... లక్షల మంది ఆవేదనలు వినపడటం లేదా అని ప్రశ్నించారు..? ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో రెసిడెన్షియల్ హాస్టల్లు నాష్టమైపోయాయని అన్నారు. లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అందాకారం అయిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఆసుపత్రి పోతే మందులు లేవు.. కెసిఆర్ పాలనలో ప్రసవాలు 80 శాతం ప్రభుత్వం ఆసుపత్రిలో జరిగె వి, కానీ ఇప్పుడు 33 శాతానికి తగ్గిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ , పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, మాజీ జెడ్పిటిసి గంట రాములు, నాయకులు దాసరి ఉష, మార్కు లక్ష్మణ్, మాజీ ఎంపీపీలు నునేటి సంపత్, బాలాజీ రావు, నాయకులు బండారి శ్రీనివాస్, అన్ని మండలాల మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ రైతుబంధు కన్వీనర్లు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున రైతు సోదరులు పాల్గొన్నారు.

## క్రీసెంట్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పులపల్లి గ్రామ పరిధిలో గల క్రిసెంట్ ఉన్నత పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్రిసెంట్ పాఠశాలల అధినేత సయ్యద్ వజహతుల ఆయాజ్,సి ఈ ఓ తహబిలాల్ , ప్రిన్సిపాల్ సయ్యద్ నజీర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో గల వివిధ పండుగలలో బతుకమ్మ పండుగ కు ఒక ప్రత్యేకమైన స్థానము ఉందని వారన్నారు. ప్రపంచంలో ప్రకృతిని ఉత్సవం లాగా జరుపుకునే విధానం ఈ పండుగకే ఉంటుందని ఈ పండుగను 9 రోజులు జరుపుకుంటారని ఒక్కో రోజున ఒక్కొక్క పేరుతో బతుకమ్మను పిలుస్తూ నవరాత్రుల పేరిట దేశ ప్రజలందరూ ఘనంగా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నసీర్ ఇంచార్జ్ జా ఫర్ ఉపాధ్యాయులు బైరి రాజ వీరు కృష్ణారెడ్డి ఆలీ నా జిమ్ పద్మజ రమాదేవి శ్రీలేఖ అపర్ణ పర్వాన మరియు ఇతర ఉపాధ్యాయ బృందం విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొ న్నారు.

## మదర్ తెరిస్సా కాలేజీలో బతుకమ్మ వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



స్థానిక మదర్ తెరిసా ఇంజనీరింగ్ కాలేజీలో డిప్లమా విద్యార్థినిలు ఉపాధ్యాయులు ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు సంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల బతుకమ్మలను పేర్చి బతుకమ్మలతో కళాశాలకు చేరుకొని ఆటపాటలతో సందడి చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలను గుర్తు చేసుకుంటూ బతుకమ్మ పాటలతో బతుకమ్మ ప్రాధాన్యం తెలియజేశారు, ఈ సందర్భంగా డైరెక్ట్ నవత విద్యార్థులకు బతుకమ్మ పాటలు పోటీలు నిర్వహించి బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, అకౌంట్ ఆఫీసర్ పవన్ కుమార్ , విభాగాధిపతులు ఇజాజ్, అనిల్, శశి కాంత్, అర్షియమరియు అధ్యాపకులు నవ్య, భరత్ ,ఫాతిమా,శ్రావణి మొదల గువారు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభం

**సూర్య మంథని**

మంథని పట్టణంలోని ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాలలో కర్ణాటక గాత్రము, పేరిణీ నాట్యము, మృదంగం కోర్సులలో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 10 సంవత్సరాలు నిండిన వారు ప్రవేశానికి అర్హులని, సర్టిఫికెట్ మరియు డిప్లొమా కోర్సులలో ప్రవేశం కొరకు దరఖాస్తులు చేసుకునే విద్యార్థులు ఈనెల 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ జే. శారద తెలిపారు.

## చిల్లపల్లి గ్రామపంచాయతీ లో డి.ఎల్.పి.ఓ ఆకస్మిక పర్యటిన

**సూర్య మంథని రూరల్**

మంథని మండలం చిల్లపల్లి గ్రామ పంచాయతీలో డివిజన్ పంచాయతీ అధికారి కే.సతీష్ మంగళవారం ఆకస్మికంగా పర్యటించారు.చిల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు, సలహాలు అందించారు. స్మశాన వాటిక పరిసరాలను శుభ్రం చేయించాలని, బాత్రూం లలో నీటి వసతి ఏర్పాటు చేయాలని ఆదేశించినారు. నిరంతరం ఇంటింటా చెత్త సేకరణ జరగాలని,ఎస్, డబ్ల్యూ,ఎం షెడ్ లో సెగ్రిగేషను ప్రక్రియ జరిగి వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని,ప్లాస్టిక్ లేదా డ్రై వేస్ట్ ను విక్రయించి అట్టి అమౌంట్ ను గ్రామపంచాయతీ ఖాతా యందు జమ చేయాలన్నారు. వీరి వెంట పంచా యతీ కార్యదర్శి రాంకిషోర్ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## కాకతీయ హై స్కూల్ లో ముందస్తు బతకమ్మ సంబరాలు

**సూర్య-మంథని**



మంథని పట్టణంలోని కాకతీయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాలలో మంగళవారం ముందస్తుగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు మరియు ఉపాధ్యాయునిలు వివిధ రకాల పువ్వులతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలతో ఆడి,పాడి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తుందన్నారు. ఆడపడుచు లంతా అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలను చాటి చెప్పే తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పండుగన్నారు.ప్రపంచంలో ప్రతి దైవాన్ని పూలతో పూజిస్తే ఆ పువ్వులనే పూజించే అరుదైన పండుగ మన తెలంగాణ పండుగ బతుకమ్మ పండుగ అని,అదేవిధంగా పోషకులకు, విద్యార్థిని, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అందరికీ బతకమ్మ పండుగ శుభాకాంక్షలు,దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి,శ్రావణ్ రెడ్డి, స్రవంతి, పావని, విద్యార్థినీలు,ఉపాధ్యాయులు మరియు పోషకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## డీఎస్సీ ఫలితాలలో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన మంథని మండల వాసి

**సూర్య మంథని**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో టీచర్ ఉద్యోగానికి పెద్దపల్లి జిల్లా ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ విభాగంలో జిల్లా మొదటి ర్యాంకును మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన శీలం లింగారెడ్డి–అశ్వత్తమ్మ దంపతుల కుమారుడు దేవేందర్ రెడ్డి సాధించాడు. అతడు 2006 సంవత్సరంలో బీఈడీ పూర్తి చేసి, ప్రస్తుతం హైదరాబాదు లోని కాంపిటేటివ్ పరీక్షల ఫ్యాకల్టీగా జీవనోపాధి పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో జిల్లాలోని జనరల్ విభాగంలో ఒకె పోస్టుకు 5వేల మంది పరీక్షకు హాజరు కాగా, దేవేందర్ రెడ్డి టీచర్ ఉద్యోగానికి అర్హత సాధించడంతో తల్లిదండ్రులు, గ్రామస్తుల అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టబద్రులు ఓటు నమోదు చేసుకోండి

**సూర్య మంథని**




పట్టభద్రులు అందరు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తమ ఓటు నమోదు చేసుకోవాలని తెలంగాణ మెడికల్ కౌన్సిలర్ మేంబర్, ఆర్ కే హాస్పిటల్ చైర్మన్ బండారు రాజ్ కుమార్ అన్నారు.మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లా లోని డిగ్రీ చదువుకున్నటువంటి వారు రాబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఇప్పుడు ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇటీవలే తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోర్స్ సంస్థను కొండగట్టు అంజన్న పుణ్యక్షేత్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని,సంస్థ ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ఐదులక్షల ఓటర్ల ఎన్రోల్మెంటును చేయడమే లక్ష్యమని ,తెలంగాణ వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నామని , ఓటు వేయాలంటే ఓటు హక్కును రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఈ సందర్భంగా మంథనిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, డిగ్రీ చదువుకున్న పట్టభద్రులకు మూడు సంవత్సరాలు పూర్తయిన వారు ఆఫ్లైన్, ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చని డిగ్రీ సర్టిఫికెట్ ,ఆధార్ కార్డు ,ఫోటో, ఫోన్ నెంబరు ,ఈమెయిల్ ఐడి ,జతపరిచి ఎమ్మార్వో ఆఫీస్ లో ఇవ్వాల్సి ఉంటుందని, వచ్చే సంవత్సరం జరిగే ఎమ్మెల్సీ ఎలక్షన్లకు ఐదు లక్షల కొత్త ఓటర్లను అందించడమే లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు వెళ్తున్నామని ,ఓటింగ్ నమోదు చేసుకొని ఓటింగ్ శాతాన్ని పెంచాలని ఈ సందర్భంగా బండారు రాజ్ కుమార్ పిలుపునిచ్చారు.

## బతుకమ్మ గ్రాండ్ పేరెంట్స్ డే సెలబ్రేషన్స్

**సూర్య 8 ఇంక్లైన్ కాలనీ**



స్థానిక 8వకాలనీ శ్రీవాణి పాఠశాలలో ఈ రోజు అనగా 1/10/24 తేదిన బతుకమ్మ గాండ్ పేరెంట్స్ డే సెలబ్రెషన్స్ నిర్వహించడం జరిగింది గ్రాండ్ పేరెంట్స్ డే సందర్భంగా చిన్నారులు వాళ్ళ అమ్మమ్మ నానమ్మ తాతయ్యలతో కలిసి రాంప్ వాక్ ఆటపాటలలో పాల్గని అందరిని అలరించడం చరిగింది అందరికి బహుమతులు ఇవ్వడం జరిగింది దీని యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటంటే పెద్దవారికి చిన్నారులకు మధ్య ప్రేమానురాగాలు ఆప్యాయతలు అనుబందాలు పెంపొందటానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడుతాయి దసరా పండుగను పురస్కరించుకొని అమ్మవారి తొమ్మిది అవతారాలు వెసుకోని చిన్నారులు చేసిన నృత్యప్రదర్శన అందరిని అలరించింది చిన్నారులందరు బతుకమ్మలను పెట్టి కోలాటలు వేసి వారి యొక్క ఆటపాటలతో అందరిని ఆనందింపచేసారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ లక్ష్మణ్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ మనస ఉపాధ్యాయులు పోషకులు చిన్నారులందరు పాల్గోని విజయవంతం చేసారు.

## చెట్టుపై నుంచి పడి గీత కార్మికులకు గాయాలు

**సూర్య ఓదెల**

మండలంలోని పోత్కపల్లి గ్రామానికి చెందిన నగునూరు శ్రీనివాస్ అనే గీత కార్మికుడు వృత్తి లో భాగంగా ఈత చెట్టు ఎక్కుతుండ గా మోకు జారి ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాలు కావడంతో, తోటి గీత కార్మికులు 108 సమాచారం ఇచ్చి కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వం వెంటనే ఎక్స్గ్రేషియా ప్రకటించి గీత కార్మికుల కుటుంబాన్ని ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు కోరారు.

## ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య ముత్తారం**

బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని మంగళవారం ముత్తారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలతో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పాఠశాలకు చెందిన విద్యార్థినిలు రంగు రంగు పూలతో బతుకమ్మలు పేర్చి, పాఠశాల ఆవర ణలో పాటలు పాడుతూ బతుకమ్మ ఆడుతూ సంబరాలు జరుపు కున్నారు. ఉపాధ్యాయునిలు సైతం బతుకమ్మ ఆడుతూ విద్యార్థినులలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు పద్మాదేవి, ఉపాద్యాయులు సూర్య ప్రకాష్, రావి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, బద్రి శ్రీనివాస్, స్వర్ణలత, బాలరాజు, తిరుపతి, రవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కేటీఆర్ పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**- దాడులతో ఉద్యమాన్ని ఆపలేరు - బిఆర్ఎస్ నాయకులపై ఇంకొకసారి దాడి చేస్తే ప్రతిదాడి తప్పదు**

**- నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరి శంకర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో అధికారంలో వచ్చి ప్రజా పాలనను గాలికి వదిలేసి దాడులకు రౌడీరాజ్యంగ బుల్డోజర్ రాజ్యంగాపనిచేస్తుందని ముందుగా మీ మంత్రుల ఫామ్ హౌస్‌లను ముందుకూలగొట్టు ప్రజలకు అండగా మద్దతుగా నిలబడడాన్ని నువ్వు ఆపలేవని మీ తాటాకు చప్పుళ్ళకి భయపడే వారు బిఆర్ఎస్ పార్టీలో ఎవరు లేరు మీ తాట తియ్యడానికి ప్రజలు సిద్ధమై ఉన్నారనీ నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరి శంకర్ అన్నారు. కేటీఆర్ పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలనీ డిమాండ్ చేస్తూ కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డినీ పిల్లి కూతలకి భయపడేవాళ్ళు ఎవ్వరూ లేరిక్కడ. ఉద్యమాల పిడికిలి ఇది గుర్తు పెట్టుకో అని హెచ్చరించారు.బడుగు బలహీనుల గొంతులను నీ బుల్డోజర్లు తొక్కి పెట్టలేవు.నీ గుండ రాజ్యాన్ని... నియంతృత్వ పాలనను సవాలు చేసే తెలంగాణ ప్రజల శక్తిని నీ గుండాలు ఆపలేరు. నీ గుండాలు కేటీఆర్ వాహనంపై చేసిన దాడి తో మాకు మరింత శక్తిని ఇస్తుంది. ఇట్లాంటివి మమ్మల్ని ఆపలేవు ఒక శాఖ పర్మిషన్ ఇస్తే మరొక శాఖ ఇళ్లను కూలగొడుతుందాపేదోళ్లను చావకొట్టి ఏం సాధిస్తావ్ ఈ ప్రభుత్వంలో కుడి చేయి ఏం చేస్తుందో ఎడమ చేతికి తెలుస్తలేదువీళ్లు ప్రభుత్వాన్ని నడుపుతున్నారో సర్కస్ నడుపుతున్నారో తెలుస్తలేదు అని అన్నారు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేటీఆర్ పై దాడి చేసిన దుండగులను గుర్తించి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేకుంటే తగిన గుణపాఠం చెప్పవలసి వస్తుందని హెచ్చరించారు ఇలాంటి దాడిని తెలంగాణ ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేశారు పోలీసులు ప్రజల పక్షాన పని చేయాలని ఇలాంటి దాడులు చేస్తున్న వారిపై కఠిన నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు . జన్మదినాన్ని పురస్కరించుకొని పలు సామాజిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మైత్రి టవర్‌లో అభిమానుల కోలహలం మధ్య కొత్త జయపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా భారీ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు.

## వసంత్ వ్యాలీ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ హనుమాన్ నగర్ లోని వసంత్ వ్యాలీ పాఠశాలలో తెలంగాణా రాష్ట్ర పండుగ బతుకమ్మని పురస్కరించుకొని బతుకమ్మ సంబురాలను మంగళవారం ఘనంగా విద్యార్థులు ఉపాధ్యాయుల మధ్య నిర్వహించారు. తంగేడు ,గునుగు ,గుమ్మడి ,పట్టుకుచ్చులు వంటి రకరకాల పూవులతో విద్యార్థినులు ,ఉపాధ్యాయినిలు అందమైన రకరకాల బతుకమ్మలను పేర్చి రామ రామ ఉయ్యాలో రాముని శ్రీ రామ ఉయ్యాలో... అని సంప్రదాయ నృత్యాలతో పాఠశాల ఆవరణలో వసంత్ వ్యాలీ పాఠశాల చైర్మన్ ఏ, బుచ్చిరెడ్డి, కరస్పాండెంట్ స్వరూప రెడ్డి విద్యార్థులు ,ఉపాధ్యాయినిలతో బతుకమ్మలను మధ్యలో ఉంచి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలతో ,దాండీయా, కోలాటాలతో ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు,అనంతరం విద్యార్థినిలు దసరా ఉత్సవాల విశిష్టతను దుర్గామాత నవరాత్రోత్సవాలను వివరిస్తూ నవదుర్గల వేషధారణలో తమ నృత్యాలు, నాటికల ద్వారా తెలియజేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వసంత్ వ్యాలీ పాఠశాల చైర్మన్ పాఠశాల ఏ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ లో ప్రకృతికి అందాన్ని చేకూర్చే రకరకాల పూవులతో బతుకమ్మలని అలంకరించి మనందరి బతుకులు బాగుండాలని ఆనందంతో జరువుకునే ఈ పండుగ తెలంగాణా సంస్కృతికి నిలువుటద్దమని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు ,పాఠశాల సిబ్బంది, విధ్యార్థినిలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్.ఇ.ఎస్ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**సూర్య కరీంనగర్ టౌన్**

1993-96 బ్యాచ్ డిగ్రీ చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నాటి కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.సదాశివ శర్మ పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ మానవతా విలువలు సన్న గిల్లుతున్న ఈ రోజుల్లో దాదాపు మూడు దశాబ్దాల క్రితం డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను గుర్తుంచుకొని సాదరంగా ఆహ్వానించి సత్కరించడం ఆనందంగా,గర్వంగా ఉందని పూర్వ విద్యార్థులను ఆయన అభినందించారు .విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఉల్లాసంగా,ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె.మహేశ్వర్,కరీంనగర్ ఆర్. డి. ఓ, జి. మల్లారెడ్డి, జయపాల్ రెడ్డి, రాంరెడ్డి, వేణు గోపాల్ రెడ్డి,హరి ప్రసాద్, చంద్రకళ, శ్రీనివాస్, మదన్ బాబు రాం మోహన్,నిర్వాహకులు ప్రకాశ్, రాజిరెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్,సతీష్,కిరణ్, వెంకటేశ్వర్ రావు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.





## సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్ ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య కొత్తపల్లి**

తీగలగుట్టపల్లి, కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్ (CBSE)లో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పారడైజ్, సెయింట్ జార్జ్ విద్యాసంస్థల అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ అందమైన రంగవల్లుల మధ్య తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఉయ్యాల పాటలతో సంబరాలు జరుపుకోవడం జరిగిందని, బతుకమ్మ పండగ మన తెలంగాణలో బహు ముఖ్యమైన పండగని, ప్రజలు ఆహ్లాదకరమైన పండగలను జరుపుకోవాలని వాక్యానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ వసంత, భార్గవ్, నిరంజన్ , వైస్ ప్రిన్సిపల్స్ మధు, ప్రసాద్ ఇన్చార్జిలు సంధ్య, సంగీత, సంధ్య,స్వప్న, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## బ్లూబెల్స్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ జిల్లాలోని హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు అట్టహాసంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణ అంతా బంతి మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది ఈ బతుకమ్మ పండుగ, తెలంగాణ ఆడపడుచులు అంతా ఘనంగా ఆనందోత్సాహాలతో వారి పుట్టినింట్లో జరుపుకునే వేడుక. బంధాలను అనుబంధాలను గుర్తు చేసుకుంటూ ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ. తొమ్మిది రోజుల పాటు ఆడి పాడి గౌరీదేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించే తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబరం ఈ బతుకమ్మ పండుగ. మహాలయ అమావాస్యనాడు ఎంగిలిపూల బతుకమ్మగా మొదలై తొమ్మిది రోజులపాటు ఆనందంగా ఆడి పాడి చివరి రోజు సద్దుల బతుకమ్మగా ముగుస్తుంది అని బతుకమ్మ పండుగ విశిష్టతను పాఠశాల ప్రిన్సిపల్ జంగ సునీత మనోహర్ రెడ్డి వివరించారు. మహిళా ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చారు. అనంతరం అందరూ బతుకమ్మలు ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వివేకానంద విద్యానికేతన్ లో కోలాహలంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక భగత్ నగర్‌లోని వివేకానంద విద్యానికేతన్ విద్యాసంస్థలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.చిన్నారులు మదర్ పేరెంట్స్,ఉపాధ్యాయినులు బతుకమ్మలను అందంగా పేర్చి ఆటపాటలతో సందడి చేశారు.చిన్నారులు ఉత్సాహంగా ఇంటి వద్ద నుంచి రకరకాల పూలను తెచ్చి బతుకమ్మలను అందంగా తయారు చేసి పాఠశాల ప్రాంగణంలో ఉంచి పాటలు పాడుతూ, కోలాటం నృత్యం చేశారు.వేడుకను పురస్కరించుకొని విద్యాసంస్థల చైర్మన్ సౌగాని కొమురయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మను మా పాఠశాలలో ముందస్తుగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో, ఉత్సవాన్ని చక్కగా విజయవంతం చేయడం ఆనందంగా ఉందన్నారు.ఇలాంటి పండుగలను ప్రతిసారి పాఠశాలలో నిర్వహించుకుని తద్వారా చిన్నారులకు సంస్కృతి, సంప్రదాయ విలువలను నేర్పే దిశగా వివేకానంద విద్యానికేతన్ ఎప్పుడు ముందంజలో ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మిథున్ జే మిస్త్రి,వైస్ ప్రిన్సిపాల్ సాగర్, ఏ వో తుంగాని సంపత్,తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## మోడల్ స్కూల్ లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ఘన్ముకులలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినీలతో పాటు మహిళా ఉపాధ్యాయులు బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఘన్ముకుల ప్రిన్సిపాల్ మొయిజ్ బేగ్ మాట్లాడుతూ తెలంగాణ పూల పండుగ బతుకమ్మ అని, పూలనే దేవుళ్ళుగా కొలుస్తూ ప్రకృతి లో మమేకమయ్యే పండుగ బతుకమ్మ అని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మొయిజ్ బేగ్ అందరికి ముందస్తు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయిలు పాల్గొన్నారు.

## పలు మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రణవ్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామంతో పాటు ఆయా గ్రామాల్లో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను మంగళవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ప్రణవ్ వెంట గంగాడి తిరుపతి రెడ్డి, ఎక్కటి రఘుపాల్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్, పంజాల సతీష్ గౌడ్, ఐలయ్య యాదవ్, నల్ల కొండల్ రెడ్డి, మేక వీరయ్య, గంగాడి రాజిరెడ్డి, గట్టయ్య, జైపాల్ రెడ్డి, సతీష్ యాదవ్, శ్రీపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాంరెడ్డి, మహేందర్, కొండాల్, సమ్మిరెడ్డి తదితరులు ఉన్నారు.

## వాగ్దేవిలో ఘనంగా ఫ్రెషర్స్ డే ఎస్పరెంజా 2024 వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ పట్టణం లోని స్థానిక వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు( ఎస్పరెంజా-2024 ) కళాశాల చైర్మన్, సెక్రటరీ,కరెస్పాండెంట్ జి కృష్ణ జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అంబరాన్నంటాయి.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల చైర్మన్, సెక్రెటరీ,కరెస్పాండెంట్ గోవిందవరం కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్ట పడితే కచ్చితంగా విజయ తీరాలకు చేరొచ్చు అని చెప్పారు. అలాగే టాస్క్ ద్వారా విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించి, ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు కల్పిస్తున్నామని తెలిపారు. కళాశాలలో అత్యున్నతమైన విద్యని అందించడానికి అధ్యాపకులు ఎల్ల వేళలా అందుబాటులో ఉంటూ, విద్యార్థుల భవిష్యత్ కు బాటలు వేస్తున్నారన్నారు. కళాశాల నుండి ప్రతీ సంవత్సరం వివిధ క్రీడల్లో జాతీయ స్థాయిలో పాల్గొనడం అభినందిచదగ్గ విషయం అని తెలిపారు. అలాగే ప్రిన్సిపాల్ , డైరెక్టర్ పి రాజశేఖర్ మాట్లాడుతూ కళాశాలలో విద్యతో పాటు క్రీడలు, వినోద కార్యక్రమాలకు పెద్ద పీట వేస్తూ, ప్రతీ విద్యార్థి లోని ప్రతిభని గుర్తించి సరైన అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ మునిందర్, పీజీ ఇంచార్జి పి రమేష్, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
బుధవారం 2 అక్టోబర్ 2024



# ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలి

- ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి - రెండు పడక గదుల ఇల్లు పంపిణీ చేయాలి
- కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి
- వీడియో కాన్ఫరెన్స్లో రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సూర్య రాజన్న సిరిసిల్ల




ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలని ఆయా జిల్లా కలెక్టర్లను రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, రెండు పడక గదులు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం నిర్వహించగా, జిల్లా నుంచి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరయ్యారు. అనంతరం మంత్రి మాట్లాడారు.ఈ నెల 3వ తేదీ నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని ఒక మున్సిపల్, గ్రామంలో కుటుంబాల వివరాలు ఇంటింటికీ తిరిగి సేకరించాలని, దీనికి నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు. సర్వే సందర్భంగా ఆయా కుటుంబాల్లో పుట్టిన, మరణించిన వారి వివరాలు తీసుకొని ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ నెల 8 వ తేదీ వరకు ఇది పూర్తి చేయాలని, 9 వ తేదీ స్క్రూటినీ ఉంటుందని, 10 వ తేదీన రిపోర్ట్ సబ్మిషన్ ఉంటుందని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా మిగితా సర్వే పనులపై ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. అనంతరం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు ఏ ఏ జిల్లాలో ఎన్ని ఉన్నాయి? ఎన్ని పూర్తి చేశారో అడిగి తెలుసుకున్నారు. ఆయా దరఖాస్తులు నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని రెండు పడక గదులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే వెంటనే పూర్తి చేసి, త్వరలో పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని సూచించారు .కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 అదనంగా అందజేయనుందని తెలిపారు. సన్న, దొడ్డు వడ్ల సేకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సన్న వడ్ల లో దొడ్డు వడ్లు కలవకుండా చూసుకోవాలని, వ్యవసాయ అధికారి పరిశీలించిన తర్వాత వాటిని పంపాలని పేర్కొన్నారు. రైతులకు ఏ ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి, సీఎస్ ఆదేశించారు.ఈ సమావేశం లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్, డీఆర్డీఓ శేషాద్రి, మున్సిపల్ కమిషనర్లు మీర్జా ఫసహత్ అలీ బేగ్, సంపత్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, డీటీసీపీఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్

సూర్య వేములవాడ



దేవాదాయ శాఖ డిప్యూటీ కమీషనర్ సర్వీసెస్ డి కృష్ణ ప్రసాద్ రాజన్న దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామి వారి కల్యాణ మండపం వేదోక్త ఆశీర్వచనము చేశారు. ఆలయ ఏఈవో బ్రహ్మన్న శ్రీనివాస్ శాలువాతో సత్కరించి, లడ్డు ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ గజ్వేల్ రమేష్ బాబు, పర్యవేక్షకులు తిరుపతిరావు, గడ్డం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేకే మహేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి బిఆర్ఎస్‌కు లేదు

సూర్య సిరిసిల్ల టౌన్




పదవి లేకున్నా సిరిసిల్ల ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కేకే మహేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి ఇక్కడి బిఆర్ఎస్ పార్టీ నేతలకు లేదని ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు వేల్పుల ప్రసాద్ అన్నారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి నాయకులు మాట్లాడిన తీరును తప్పుపట్టారు.తెలంగాణ ఉద్యమంలో కేకే మహేందర్ రెడ్డి పాత్ర ఏంటో కేసీఆర్ ను అడుగితే చెప్తాడని అన్నారు.అలాంటి నాయకుని పట్టుకొని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కేకే మహేందర్ రెడ్డిని కాదని స్థానిక ఎమ్మెల్యే పదవిని గద్దల కేటీఆర్ తనకు పోయాడని గుర్తు చేశారు.ఇంకోసారి కేకే మహేందర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మిడిదొడ్డి భాను,నవీన్ నాయక్, గజబింకార్ రాంప్రసాద్,చిలుక శ్రీనివాస్,ఎడ్ల తిరుపతి,కొత్త రవి, ప్రశాంత్,మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్దం చేసిన బీసీ నాయకులు

-మంత్రి సురేఖకు కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్

సూర్య రాజన్న సిరిసిల్ల.



తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి, బీసీ మహిళ అయిన కొండా సురేఖపై బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం ట్రోలింగ్ ను తప్పుపడుతూ సిరిసిల్లలో బీసీ రాజ్యాధికార సమితి ఆందోళన చేపట్టింది. సిరిసిల్ల పట్టణంలోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ముందు బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. కేటీఆర్ కు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. బీసీ మహిళ అయిన ఆడబిడ్డ పట్ల అనుచితంగా, అమర్యాదగా ట్రోల్ చేయడాన్ని దాసు సురేష్ తీవ్రంగా ఖండించారు. 'బీసీ మహిళలపై అసభ్యంగా ప్రవర్తిస్తే ఇకపై సహించబోమన్న ఆయన,నీకు రాజకీయ భిక్షపెట్టిన పద్మశాలి ఆడబిడ్డని అవమానిస్తావా?అని ప్రశ్నించారు. కేటీఆర్ ను రాజకీయంగా బొందపెట్టే రోజులు ఎంతో దూరంలో లేవని చాలెంజ్ చేశారు. బీసీ మహిళ అయిన సురేఖపై ట్రోలింగ్ చేయడం అంటే యావత్ మహిళలను అవమానించినట్లేనని దాసు సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేటీఆర్ కొండా సురేఖకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా చేనేత మహిళా కార్మికులతో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి సిరిసిల్ల ఇంచార్జ్ , ఉమ్మడి కరీంనగర్ ప్రధాన కార్యదర్శి గోనె ఎల్లప్ప నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళు వెలుముల స్వరూప , కాముని వనిత, సామల రోజా, అన్నల్దాస్ భాను , నల్ల శ్రావణ్ కుమార్ ,పోకల సాయికుమార్ , మంగ ప్రశాంత్ , కొక్కుల రాజు, బచ్చు ప్రసాద్ , చౌడారపు రాజు , వంగరి దత్తు , గాజుల సాగర్ రెబ్బ శ్రీనివాస్,ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య విగ్రహానికి విరాళం అందజేత

సూర్య బోయినపల్లి

బోయిన్పల్లి మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహం కొరకు బోయిన్పల్లిలోని కురుమ సంఘానికి కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కుసరవీందర్ 25వేల రూపాయలు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ ,జిల్లాకురుమ సంఘం అధ్యక్షులు ఏనుగుల కనకయ్య ,బోయిన్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి ,కురుమ సంఘం అధ్యక్షుడు గుంటి తిరుపతి కురుమ కుల బాంధవులు కూస రవీందర్ , నూతన మార్కెట్ చైర్మన్ బోయిని యెల్లేష్ ని సన్మానించరు.

## ముందస్తు బతుకమ్మ వేడుకలు

సూర్య చందుర్తి



చందుర్తి మండల కేంద్రంలోని నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. బతుకమ్మకు సంబరాలలో భాగంగా విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో అలరించారు. అనంతరం 'పోయిరా గౌరమ్మ పోయిరావమ్మా అంటూ' గౌరమ్మ పాటలతో బతుకమ్మను నీటిలో నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పత్తిపాక నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలలో గొప్పదైన బతుకమ్మ వేడుకలు పాఠశాలలో నిర్వహించడం సంతోషకరమని అన్నారు. సాధారణంగా పూలతో దేవుళ్ళని పూజిస్తూ ఉంటారు కానీ పూలనే దేవుళ్ళుగా పూజించే గొప్ప సాంస్కృతి తెలంగాణ ప్రజలదని, పాఠశాలలో విద్యార్థులు బతుకమ్మలను తయారుచేసి వేడుకలు నిర్వహించడం వల్ల చిన్ననాటి నుండే పిల్లలకి మన పండగల పట్ల అవగాహన ఏర్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరైన ఏఈఓలు

సూర్య ఇల్లందకుంట



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన డిజిటల్ క్రాప్ సర్వేను క్లస్టర్ లోని ఒక ఏఈఓ 5-8 గ్రామాలు 6000-10000ఎకరాలు చేయటం కష్టతరమైనదని కావున డి సి ఎస్ సర్వే కొరకు గ్రామ స్థాయిలో సహాయకులను నియమించాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ సంచాలకులకి తమ సమస్యలను విన్నవించినా ఇంకా పరిష్కారం చూపకుండా ఏఈఓ లపై డి సి ఎస్ సర్వే కొరకు ఒత్తిడి తీసుకు వస్తున్నందుకు నిరసనగా రాష్ట్ర వ్యవసయ విస్తరణ అధికారుల ఐకాస పిలుపు మేరకు మంగళవారం జిల్లా మండలాలలోని ఏఈఓలు నల్ల బ్యాడ్జి లు ధరించి విధులకు హాజరయ్యారు. అధికారులు ప్రభుత్వ పెద్దలు తమ సమస్యను అర్థం చేసుకొని న్యాయం చేయవలసిందిగా వేడుకుంటున్నారు.

## చర్మవ్యాధి పేరుతో బంగారం అపహరించిన వ్యక్తి అరెస్ట్

సూర్య గంభీరావుపేట

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన గుండెల్లి అమృతలాల్ అనే వ్యక్తి ఎలుక కరిస్తే మండల కేంద్రానికి వైద్యం చేసుకుని ఇంటికి వెళుతుండగా చర్మవ్యాధి పేరుతో గుర్తుతెలియని వ్యక్తి ఆకుపసరు రాస్తానని మాటలు చెప్పి బట్టలు విప్పి చేతికున్న 6గ్రాముల ఉంగరం దొంగిలించి పారిపోయాడని బాధితుడు ఆదివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు రంగంలోకి దిగి 24 గంటల్లోనే దొంగతనానికి పాల్పడిన దమ్మన్నపేట గ్రామానికి చెందిన దండగుల సాయిలు అనే వ్యక్తిని అరెస్టు చేశారు.దొంగిలించిన ఉంగరాన్ని గంభీరావుపేటలోని అల్లపల్లి నరేష్ కి అమ్మగా ఇద్దరిని విచారించి దొంగతనం చేసిన వ్యక్తిని రిమాండ్ కు పంపామని ఎస్ఐ శివకుమార్ తెలిపారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, సరైన పత్రాలు లేని బంగారం కొన్న అమ్మిన కూడా నేరస్తులేనని పేర్కొన్నారు.

## విలాసాగర్ హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

సూర్య బోయినపల్లి



మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ముందసుగా బతుకమ్మ వేడుకలను ఘనంగా అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ నెల రెండు నుంచి పాఠశాలలకు దసరా సెలవులు ఉండటంతో ఈ వేడుకలు ఇన్చార్జి ప్రధానో ఉపాధ్యాయులు ఎం, రాజిరెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులు, ఉపాధ్యాయురాలు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. స్వస్తిక్ ఆకృతి లో నిలిచి పాఠశాలలో బతుకమ్మ సందర్భంగా విద్యార్థులు ఉల్లాసంగా గడిపారు ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు

## తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు "వోరగంటి" పరామర్శ.

సూర్య. ఇల్లంతకుంట..

మండలంలోని వెల్జీపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ నేత గుండా ముత్తయ్య తల్లి వెంకవ్వ 5 రోజుల క్రితం మరణించగా ఆ కుటుంబాన్ని, సిరికొండ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు తడిసిన ముత్తయ్య తండ్రి రాజమల్లు 8 రోజు క్రితం మరణించగా ఆ కుటుంబాలకు రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు వోరగంటి ఆనంద్ పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఆయన వెంట ఉద్యమ కారుల జిల్లా నాయకులు గజ్జెల రాజశేఖర్ గౌడ్, బట్టి చంద్రమౌళి, చొప్పరి సుధాకర్, బాలగౌడ్,నాగరాజ్, శ్రీనివాస్ రెడ్డి,మురళీ,అంజయ్య, పాల్గొన్నారు..

# అనుమానస్పద స్థితిలో గర్భిణీ మృతి

## - అత్తింటివారే హతమార్చారని బంధువుల ఆందోళన - నిమ్మపల్లిలో ఘటన

**సూర్య కోనరావుపేట**

అత్తింటి వేధింపులతో అనుమానస్పదస్థితిలో ఓ గర్భిణీ మృతి చెందిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామం లో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకా రం.. గ్రామానికి చెందిన అల్లెపు జ్యోతి(23) అనే మహిళ రెండు నెలల గర్భిణీ అనుమాన స్పదస్థితిలో మృతి



చెందింది. నిజామాబాద్ జిల్లా గుండారం గ్రామానికి చెందిన సాయమ్మ-ఎల్లయ్య దంపతుల రెండో కూతురు జ్యోతిని నిమ్మపల్లి గ్రామానికి చెందిన అల్లెపు మల్లయ్య కుమారుడు శ్రీనివాస్ కు కట్న కానులతో 2021లో వివాహం జరిపించారు. వీరికి కూతుర్లు మాన్విత(3), హిరణ్య 18 నెలల కూతురు ఉండగా, ప్రస్తుతం జ్యోతి రెండు నెలల గర్భవతి. గత కొంత కాలంగా అత్తింటి వారు జ్యోతిని మానసికంగా, శారీరకంగా వేధింపులకు పాల్పడంతో పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సెప్టెంబర్ 17న శ్రీనివాస్ మద్యం సేవించి, జ్యోతిని కొట్టడంతో తల్లిగారింటికి వెళ్లింది. తిరిగి కాపురానికి వెళ్లనని జ్యోతి తల్లిదండ్రుల ముందు బోరుమంది. తల్లిదండ్రులు నచ్చజెప్పి మనుమరాళ్ళతో కలిపి శ్రీనివాస్ వెంట కాపురానికి పంపించారు. తన కూతురు సంసారం సాఫీగా సాగుతోందనే సంతోషంలో ఉన్న తల్లిదండ్రులకు మంగళవారం ఉదయం అల్లుడు శ్రీనివాస్ ఫోన్ చేసి జ్యోతి మృతి చెందిందనీ చెప్పడంతో, బంధువులతో కలిసి నిమ్మపల్లి వచ్చి చూడగా తన కూతురు అనుమానస్పదస్థితిలో మృతి చెంది ఉంది. తన మెడపై, తోడ, కుడి కన్ను



,చెంప పై కమిలిన గాయాలు ఉన్నాయి. ఎడమవైపు నోసలు ఉబ్బిన గాయాలు ఉన్నాయి. దీంతో అనుమానం వచ్చిన తల్లిదండ్రులు భర్త శ్రీనివాస్, మామ మల్లయ్య, అడపడచు మల్లవ్వ, చిన్నత్త అల్లెపు రామవ్వ,తోడి కోడలు అల్లెపు వసంతలే హత్య చేశారని ఆందోళనకు దిగారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకోని బందోబస్తు నిర్వహించారు. అప్పటికే చిన్నత్త,తోడి కోడలు పరారీలో ఉండగా, భర్త శ్రీనివాస్ పోలీసుల అదుపులో ఉన్నాడు.మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా హాస్పటల్ కు తరలించారు. మృతురాలి తండ్రి ఎల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

# ఎస్సి ఎస్టీ చట్టాల పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రతి నెల సివిల్ రైట్స్ నిర్వహించే రోజున ఎస్సి ఎస్టీ చట్టాల పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడానికి అన్ని చర్యలు తీసుకోవాలి అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, ఆయా కేసుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు, బాధితులకు అందించాల్సిన పరిహారం పై కమిటీ సభ్యుల తో చర్చించారు. 2022, 2023 సంవత్సరాలకు సంబంధించి



2024(లో ఇప్పటివరకు) 119 మంది బాధితులకు రూ.75.02 లక్షలు అందించినట్లు పేర్కొన్నారు. ఈ సంవత్సరాల్లో నమోదైన కేసులకు సంబంధించి మరో 233 మందికి రూ.1.30 కోట్లు అందించాడానికి తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు. చట్ట లను పగడ్బందీగా అమలు చేయడానికి జిల్లా యంత్రాంగ తరపున వి కృషి చేస్తున్నట్లు తెలిపారు.కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ చట్టాలు పక్కాగా అమలు చేస్తున్నామని.. ఇందుకు ప్రతి నెల సివిల్ రైట్స్ డే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా అట్రాసిటీ కేసులు నమోదవుతున్నాయో గుర్తించి.. ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్(స్థానిక సంస్థలు), లక్ష్మీ కిరణ్ (రెవెన్యూ), అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాములు, షెడ్యూల్ కాస్ట్ డెవలప్ మెంట్ అధికారి నాగులేశ్వర్, ఆర్డీవోలు మహేష్, రమేష్ బాబు, డీఆర్ ఓ పవన్ కుమార్, %వస ం౨% కార్పొరేషన్ నాగార్జున కమిటీ జిల్లా సభ్యులు మేడి మహేష్, ఎలుక ఆంజనేయులు, తడగొండ నర్సిం బాబు, లకవాత్ రవి, కుల్దీప్ వర్మ తదితరులు పాల్గొన్నారు.



# అక్షర ఇంటర్నేషనల్ స్కూల్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం అల్గునూర్ లో గల అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ లో పాఠశాలలో స్కూల్ మేనేజ్ మెంట్ వారి ఆద్వర్యంలో మంగళవారం రోజున ముందస్తు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఎంతో సంబరాలతో కోలాటాలతో బతుకమ్మ ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ ముందస్తు బతుకమ్మ పండుగను జరుపుక ున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయ భారతి,వైస్ ప్రిన్సి పాల్ అరుణ్ సింగ్,అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

# వరద కాలువలో కరెంట్ షాక్ తగిలి రైతు గల్లంతు

**సూర్య బోయినపల్లి**



దేశయిపల్లి వరద కాలువ లో రైతు గల్లంతు. బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామానికి చెందిన బాలగోని కిషన్ అనే రైతు రోజువారిగా వ్యవసాయ పంట పొలానికి నీరు పెట్టడానికి దేశాయ్ పల్లి శివారులో వరద కాలువ వద్దగల మోటర్ పెట్టడానికి వెళ్లగా కరెంట్ షాక్ రావడాముతో ఎగిరి కాలువలో పడి గల్లంతు కావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా,ఎస్సై పృథ్వీధర్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని స్థానికుల, గజ ఈతగాళ్ల సహాయంతో ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పాముకాటుతో వృద్ధురాలి మృతి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన యార రాజమ్మ (70) తన ఇంట్లో ఉండగా సోమవారం రాత్రి పాము కాటు వేయగా కుటుంబ సభ్యులు ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాజమ్మ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

# పండగ చేసోక్కండి..

దసరా పండుగ వచ్చేసింది. విద్యార్థులకు పండుగ చేసుకోవడానికి సెలవులు వచ్చేసాయి. నేటి నుండి అక్టోబర్ 14 వరకు పాఠశాలలకు దసరా సెలవులు ప్రభుత్వం ప్రకటించడంతో హాస్టల్స్ లో ఉండే విద్యార్థులు ఇంటి బాట పట్టారు. తల్లిదండ్రులు ఇంటికి తీసుకుపోవడానికి మంగళవారం సాయంత్రమే రావడంతో ఉత్సాహంతో ఉరకలు వేశారు విద్యార్థులు.దీంతో ఆయా గురుకులాలవద్ద సందడి నెలకొంది. బస్టాండ్, రైల్వే స్టేషన్లలో రద్దీ పెరిగింది.




- సూర్య ఫోటోగ్రాఫర్ పెద్దపల్లి





# ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు భేష్

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లాలోని మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల పై పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం 203 ప్రసవాలు నిర్వహించామని, అంతే కాకుండా ఆర్థోపెడిక్ సంబంధించి 39 మేజర్ సర్జరీలు జరిగాయని అన్నారు. గత ఆరు నెలల కాలంలో సుమారు 130 ప్రసవాలు జరిగేవని, ఆగస్టు నెల 198 ప్రసవాలు జరగగా , సెప్టెంబర్ మాసంలో 203 ప్రసవాలు జరిగాయని, దీనికి కృషిచేసిన ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆసుపత్రి వైద్యులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలోని గర్భిణీలను ట్రాక్ చేస్తూ వారికి ఆశా, ఏఎన్ఎం లను ఆటా చేసి 102 వాహనాలు సన్నద్ధం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెంచుతున్నామని అన్నారు. గర్భిణీ స్త్రీలకు అవసరమైన టిఫా స్కానింగ్, ఇతర పరీక్షలు చేస్తున్నామని అన్నారు. ఓపి అధికంగా వస్తున్న నేపథ్యంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. గైనికల్ సేవలే కాకుండా మిగిలిన



విభాగాలను సైతం ప్రభుత్వ ఆసుపత్రిలో బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆర్థోపెడిక్ లో తీసుకున్న చర్యల కారణంగా సెప్టెంబర్ నెలలో 39 మేజర్ సర్జరీలు జరిగాయని అన్నారు. .ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చే ఆర్థిక స్థోమత ఉన్న పేషంట్స్ paying రూమ్స్ మరియు AC రూమ్స్ తీసుకోవచ్చని తెలిపారు. జిల్లా హాస్పిటల్ లో డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ద్వారా పుట్టిన పిల్లల్లో ఏదైనా లోపాలు ఉంటే వాటి చికిత్స అందించేందుకు చర్యలు చేపట్టామని తెలిపార ప్రైవేటు లో 3000 రూపాయల విలువ గల టిఫ్ఫా స్కాన్ సేవలు అందిస్తున్నామని చెప్పారు. పైన తెలిపిన సౌకర్యాలను అందరూ వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ,DMHO డాక్టర్ ప్రమోద్ కుమార్ ,RMO డాక్టర్ రవీందర్, డాక్టర్ మండల వాసుదేవ రెడ్డి ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడే ఎంగిలిపూల బతుకమ్మ

## - ఎంగిలిపూల రోజే గాంధీ జయంతి, పెత్ర అమ్మవాస్య



**సూర్య చిగురు మామిడి**

వాడ వాడలా ఆడపడుచుల బతుకమ్మ ఆటపాటల సందడి నేటి నుండి మొదలుకానుంది. పూలను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ బుధవారం ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిది రోజుల పాటుగా కొనసాగుతోంది. నేడు ఎంగిలిపుల బతుకమ్మతోపాటు గాంధీ జయంతి, పైత్రమావాస్య. పేత్ర అమావాస్య రోజున స్వర్గస్తులైన తల్లిదండ్రుల ఆత్మ శాంతి కోసం కొడుకులు, మాతృమూర్తులను, గుర్తుంచుకొని చనిపోయిన పెద్దలకు వివిధరకాల వంటలతో తయారుచేసి నైవేద్యాన్ని తల్లిదండ్రులకు సమర్పిస్తారు.బతుకమ్మ ఆట పాట తెలంగాణకే తల మాణికం తీరక రంగుల పూలను సేకరించి స్త్రీలు రంగురంగుల బతుకమ్మలను పేర్చి వాడవాడలా ఒకచోట గుండ్రంగా ఆలికి ముగ్గులు వేసి ఆ చోట బతుకమ్మలను పెట్టి ఉయ్యాల పాటలతో బతుకమ్మను కొలుస్తారు తెలంగాణ ప్రభుత్వం ఉన్న హాయంలో కోలాటం నృత్యాలతో, డీజే పాటలతో పల్లె పల్లెనా, గల్లి గల్లి నా, బతుకమ్మ ఆటపాటలతో హోరెత్తించారు ఏడు రోజులపాటు ఏకధాటిగా ఆడిన బతుకమ్మ ఆట ఎనిమిది రోజు ఏడ తొమ్మిదవ రోజున పెద్ద బతుకమ్మ భారీ ఎత్తున నిర్వహించే పూల పండుగ ఒకరికొకరు వివిధ పిండివంటలతో వచ్చి వైనాలుచ్చుకుంటారు ఈ పండుగ సందర్భంగా బతుకుదెరువుల కోసం వివిధ రాష్ట్రాలకు, ఇతర దేశాలకు వెళ్లిన వలస జీవులు ఈ పండుగకు తమ తమ గ్రామాలకు చేరుకుంటారు, విజయాన్నిచ్చే విజయదశమి విజయదశమి నాడు ఏ పనులు నిర్వహించిన ఆటంకాలు లేకుండా నెరవేరుతాయని ప్రజల నమ్మకం చెడుపై మంచి విజయం సాధించిన రోజు విజయదశమి పేర్కొంటారు మహాభారతంలో కౌరవులపై పాండవులు విజయం సాధించింది విజయదశమి రోజే పాడిపంటలతో తులతూగే గ్రామాలు ఈ పండుగను ఉత్సాహ వంతమైన వాతావరణంలో జరుపుకుంటారు, జమ్మి చెట్టు వద్ద సెమీ పూజ నిర్వహించి , దసరా రోజున పిల్లను, అలాగే సొరకాయలను, కొట్టి రక్త తిలకం దిద్దుకొని ఊరేగింపుగా శోభయాత్ర నిర్వహిస్తారు ఈ వేడుకల్లో నృత్యాలు ఆటపాటలతో కోలాహాలంగా జరుగుతాయి దసరా వేడుకలను తిలకించడానికి గ్రామంలోని ప్రజలు ఊరి నడిబొడ్డున చేరుకొని అనంతరం ఒకరికొకరు ఆ లింగం చేసుకొని బంధువి ుత్రులతో కలిసి విందు భోజనాలలో పాల్గొంటారు.

## తెలంగాణ ప్రాంత ప్రతిబింబాన్ని ఆవిష్కరించే పండుగ బతుకమ్మ

**సూర్య కొత్తపల్లి**

లబీ తీరొక్క పువ్వులతో జరిగే పండుగ బతుకమ్మ పండుగ అని మాజీ మార్కెట్ చైర్మన్ బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు సత్యనారాయణ రెడ్డి రికుర్తి లో మాట్లాడుతూ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.బతుకమ్మ అంటే తెలంగాణ లో ఆత్మ గౌరవానికి ప్రతీక అని అన్నారు.

## పట్టభద్రుల ఓటర్ నమోదును ప్రతి ఒక్కరు చేసుకోవాలి

### - డాక్టర్ బి. ఎన్. రావు ఎమ్మెల్సీ అభ్యర్థి

**సూర్య కొత్తపల్లి**



పట్టభద్రుల ఓటర్ గా ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని తెలుపుతూ కరీంనగర్ జిల్లా కోర్టు లో తిరుగుతూ డా " బి .ఎన్ రావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు ఎక్కువ శాతం ఓటింగ్ చేయాలని తెలిపారు.పెద్ద ఎత్తున ఓటర్ లుగా నమోదు చేయాలని న్యాయవాదులకు తెలిపారు.

## డీఎస్సీలో జిల్లా ర్యాంకు సాధించిన రామకృష్ణ

**సూర్య ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలోని చిన్న కోమటిపల్లి గ్రామానికి చెందిన రామకృష్ణ నిన్న వెలువడిన డీఎస్సీ 2024 ఫలితాలలో గణిత విభాగంలో జిల్లా స్థాయిలో నాలుగవ ర్యాంకును సాధించడం పట్ల గ్రామస్తులు పాఠశాల యాజ మాన్యాలు అభినందనలు తెలియజేశారు. ఇతని విద్యాభ్యాసం ఎనిమిదవ తరగతి నుండి పదవ తరగతి వరకు జమ్మికుంట లోని విద్యారణ్య ఆవాస విద్యాలయంలో, ఇంటర్మీడియట్ ను విస్ డం జూనియర్ కళాశాలలో, డిగ్రీ చాణక్య డిగ్రీ కళాశాలలో పూర్తి చేశారని తెలిపారు.

## బీఆర్ఎస్ నేతలు మంత్రి కొండా సురేఖకు క్షమాపణలు చెప్పాలి

### - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మహిళా మంత్రి కొండా సురేఖపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా ట్రోల్ చేయడం దారుణమని, అధికారం కోల్పోయినా కూడా బీఆర్ఎస్ నేతలకు బలుపు తగ్గలేదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు మండిపడ్డారు.మంగళవారం సాయంత్రం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలు మంత్రి కొండా సురేఖ కాళ్లు మొక్కి చెంపలేసుకుని ముక్కు భూమికి రాసి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి కొండా సురేఖ పై సోషల్ మీడియాలో బీఆర్ఎస్ ప్రతినిధులు అసభ్య పదజాలంతో ట్రోల్ చేయడం రాజకీయ విలువలను దిగదర్చడమేనని ధ్వజమెత్తారు. తామే నీతిమంతులమని తరచూ వ్యాఖ్యానించే కేసీఆర్, కేటీఆర్, కవిత వీటిపై ఏం సమాధానం ఇస్తారని ప్రశ్నించారు. డబ్బులు ఇచ్చి పెంచి పోషించి సోషల్ మీడియా ప్రతినిధులతో ఇష్ట రాజ్యాంగ మహిళా మంత్రులను కించపరిచేలా ట్రోల్ చేస్తున్నారని మండిపడ్డారు. ఈ వ్యవహారంపై సభ్య సమాజం సిగ్గు పడుతున్నదని, బీఆర్ఎస్ నేతలు మంత్రి కొండా సురేఖ కాళ్లు మొక్కి చెంపలేసుకుని, ముక్కు భూమికి రాసి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సోదర సమానుడు మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు మంత్రి నూలు దండ వేస్తే దానిపై కూడా అసభ్యకరంగా ట్రోల్ చేయడం దారుణమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతల ఇంట్లో ఆడవాళ్ళ పైన ఇలాంటి ట్రోలింగ్ చేస్తే వారికి ఎలా ఉంటుందని ప్రశ్నించారు.బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా ఇకనైనా ట్రోలింగ్ లు ఆపాలని లేకపోతే కఠినంగా వ్యవహరిస్తామని, చేతులకు బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. మంత్రి సురేఖ పై పెట్టిన పోస్టులను కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు ఎందుకు ఖండించడం లేదని నిలదీశారు. అంటే వారే వెనుక ఉండి ఇలా చేయిస్తున్నారనే అనుమానం కలుగుతుందని, దీనికి వారు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఎక్కడికక్కడ బీఆర్ఎస్ నాయకులను అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు.

## స్నెహ వోకేషనల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్ టౌన్**



స్నెహ వోకేషనల్ జూనియర్ కాలేజ్ ఆవరణలో ముందస్తు బంగారు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నామని కళాశాల సెక్రెటరికి కరిస్పాండెంట్ దుగ్యాని వెంకటేష్ తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు ప్రతి సంవత్సవరం బంగారు బతుకమ్మ సంబరాలు కళాశాలలో ఘనంగా జరుపుకుంటున్నమ్ అన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా బతుకమ్మలు తయారుచేసి, బతు కమ్మా పాటలతో విద్యార్థినిలు ఉపాద్యాయినిలు సంతోషం, ఆనందం గా నృత్యం చేస్తు ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు.అనంతరం కళాశాల కరెస్పా ండెంట్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆద్యాపకులు బత్తిని రాదవేణి, చిదురాల జ్యోతి, దేవెందర్,శివ, చంద్ర కెఖర్, హబీబ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సుగుణాకర్ రావు కరీంనగర్ కోర్టులో విస్తృత ప్రచారం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రానున్న గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కరీంనగర్ బార్ అసోసియేషన్ లో అడ్వకేట్, స్టాఫ్ సభ్యులను ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకోవాల్సిందిగా మంగళవారం విస్తృత ప్రచారం చేశారు. సమాజంలో న్యాయవాదులకు ప్రత్యేక గుర్తింపు ఉందని సమాజంలోని చట్ట ఉల్లంఘనకు రక్షకులుగా ఉంటారని అందుకే న్యాయవాదులు అందరూ కూడా గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో పాల్గొనుటకై ఓటర్స్ గా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు న్యాయవాదులు శ్రవణ్. రాజ్ కుమార్.బేతి మహేందర్ రెడ్డి. దుర్గం మారుతి,శ్రీకాంత్. శ్రీధర్ రావు,కిరణ్,చంద్రమౌళి, న్యాయవాదులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ

**సూర్య, కోరుట్ల టౌన్**



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతిర్మయి శ్రీనివాస్, సిద్దార్థ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎక్కల్దేవి బాలాజీ దామోదర్ లు అన్నారు. మంగళవారం ఆయా పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు, ఉపాధ్యాయురాలు పూలతో బతుకమ్మలను అందంగా తయారు చేసి బతుకమ్మ పాటలపై డాన్సులు చేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల నవీన్,శరణ్య,గగన్, అనిత,దీపిక, లావణ్య,రమ, న్యాయమూర్తి ,మౌనిక,ప్రవళిక ఉపద్యాయురాల బృందం, తల్లిదండ్రులు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

## పూడూరు రైతు వేదిక లో పంట సాగు పై అవగాహన

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని పూడూరు రైతు వేదిక లో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫారెన్స్ జరిగింది. ఈ సందర్భంగ శాస్త్రవేత్తలు యాసంగి లో వేయు వేరుశనగ పంట యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. పూడూరు గ్రామానికి చెందిన రైతు వెల్మల రా%శీ%రెడ్డి బెండ,వేరుశనగ పంటలకు సంబంధించిన సందేహాలను శాస్త్రవేత్తలతో ముఖాముఖి గా మాట్లాడి తెలుసుకున్నారు. ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు తమకున్న సందేహాలను నేరుగా శాస్త్రవేత్తలతో మాట్లాడి తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి పర్లపల్లి జ్యోతి, ఏఈఓ లు గ్రీష్మ మంజుల,రాజేష్, రైతులు, పాల్గొన్నారు.

## భూమరెడ్డిని సన్మానించిన రెడ్డి సంఘం సభ్యులు

**సూర్య మల్యాల..**



జగిత్యాల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం కోశాధికారి నేరెళ్ల భూమ రెడ్డి ను మండల కేంద్రంలో మంగళవారం మల్యాల రెడ్డి సంఘం కార్యవర్గ సభ్యులు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సంఘం అధ్యక్షులు ఎల్లాల జనార్దన్ రెడ్డి రెడ్డి సంఘ నాయకులునేరెళ్ల శ్రావణ్ కుమార్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య లో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



పూలతో దేవుడిని పూజించే ఇలలో పూలనే దైవంగా కొలిచే బతుకమ్మ సంబరాలను మంగళవారం బోయ వాడ శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి నృత్యాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పద్మజా మాట్లాడుతూ పిల్లలకు విద్యాబోధనే కాకుండా సాంప్రదాయాల మీద పండుగల మీద అవగాహన కల్పిస్తూ బతుకమ్మ పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఏజీఎం ఎం రాజు,కోఆర్డినేటర్ భార్గవి, ప్రైమరీ ఇన్చార్జ్ పూర్ణిమ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ గురుప్రీత్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కనగర్తి పాఠశాలలో అంగ రంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య , ఇల్లందకుంట**



ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాల్లో భాగంగా మంగళవారం ఇల్లందకుంట మండలం లోని కనగర్తి పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు అంగరంగ వైభవంగా బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. రాజేంద్రప్రసాద్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.కృష్ణమూర్తి, ఎ. ఎ. పీ. సి చైర్మన్లు యం. రనిత , బి.మమత , ఉపాధ్యాయులు వాణి, రాజేశ్వరరావు, కిషన్, శ్రీధర్, శ్రీ పవన్ ప్రసాద్, సంజన, కుమారస్వామి , గ్రామంలోని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్ టౌన్**



సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో బతుకమ్మ సంబరాలు అత్యంత ఉత్సాహభరితంగా జరిపారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో హాజరై, పండుగవాతావరణాన్ని మరింత ఆనందభరితంగా మార్చారు.కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా, విద్యార్థులు డాండియా నృత్యంలో పాల్గొని, రిథమిక్ సంగీతానికి అనుగుణంగా నృత్యాలు చేస్తూ, ఆహుతులను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సిహెచ్ శ్రీనివాస్ రావు గారు, ప్రిన్సిపాల్ వి. కుమారస్వామి గారు, ప్రైమరీ ప్రిన్సిపాల్ ధనలక్ష్మి గారు, ఉపాధ్యాయ బృందం, మరియు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మున్సిపల్ నిధులను అధికార పార్టీ కౌన్సిలర్లకు కేటాయించిన ప్రతిపాదనలు వెనక్కి తీసుకోవాలి

## -ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల మున్సిపల్ లో 14వ ఆర్థిక సంఘం నిధు లైన 35 లక్షల ను కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ల వార్డులలో మాత్రమే కేటాయించడం సరైనది కాదని ఇట్టి ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోరుట్ల మున్సిపల్ కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు అలాగే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లు అధ్వానంగా మారాయని వర్షాలతో రోడ్లపై గుంతలు ఏర్పడగా వాటిని బాగు చేసేందుకు మునిసిపల్ లో నిధులు లేవు కానీ మాజీ మంత్రి విగ్రహానిర్మాణానికి నిధులు



ఎక్కడి నుండి వచ్చాయని ప్రశ్నించారు. మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు అంటే తనకు ఎంతో గౌరవం అని ఆయన విగ్రహ ఏర్పాటు కోసం నేను నా సొంత డబ్బులు డొనేట్ చేస్తాను కానీ మున్సిపల్ నుండి డబ్బులు కేటాయించకూడదని, ఆ నిధులను పార్టీలకు అతీతంగాఅన్ని వార్డులలో అభివృద్ధి కోసం కేటాయించాలని అధికారులను కోరారు. అలాగే అన్ని శాఖల అధికారులు వ్యవస్థను పాడు చేయకుండా భవిష్యత్తులో మన పిల్లలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఈ విషయమై వెంటనే స్పందించాలన్నారు .కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ కు విజ్ఞప్తి చేస్తున్నది ఏమిటంటే రత్నాకర్ రావు విగ్రహానికి నిధులు నేనిస్తాను కానీ మున్సిపల్ నిధులు కార్మికుల జీతాలకు, కోరుట్ల పట్టణ ప్రజల అవసరాలకు వెచ్చించాలని కోరారు. అధికారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని వాటిని అతిక్రమించినట్లయితే ఇటీవల ఆంధ్రప్రదేశ్లో డీజీపీని సస్పెండ్ చేసిన విషయాన్ని మర్చిపోవద్దని అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు దారిశెట్టి రాజేష్, పేర్ల సత్యం, సజ్జు, మొలుమూరి మురళి, కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎండి సనావుద్దీన్ ఫ యిం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పట్ల అవగాహన పెంచుకోండి

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అభివృద్ధి పనుల పట్ల ముందు అవగాహన పెంచుకోవాలని కోరుట్ల మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కోరుట్లవెటర్నరీ కాలేజీ ప్రాంగణంలో దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల అవహేళనగా మాట్లాడడం ఎమ్మెల్యే కు రాజకీయ పరిజ్ఞానం లేదు అభివృద్ధి పట్ల అసలే అవగాహన లేదు అనేది రుజువు అయిందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మచ్చ కవిత , ఎం ఏ నయిం మ్యాకల నర్సయ్య ,ఎంబేరి సత్యనారాయణ ,చిటిమెల్లి రంజిత్ గుప్త ,బన్న రాజేష్ ,ఎం డి నాజుముద్దీన్ ,దండవేని వెంకటేష్ ,తెడ్డు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన రైతులందరికీ వెంటనే రుణమాఫీ అమలు చేయాలి

## - తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి

**సూర్య జగిత్యాల టౌన్**



రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికల ముందు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చిందనీ, ఎన్నికల్లో చేసిన వాగ్దానం మేరకు సిఎం రేవంత్ రెడ్డి రెండు లక్షల రూపాయల రుణమాఫీని అమలు చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. అయితే బ్యాంకు సాంకేతిక సమస్యల కారణంగా కొందరికి రుణమాఫీ కాలేదన్నారు. త్వరలోనే సమస్యను గుర్తించి అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. రేషన్ కార్డుతో రుణమాఫీకి లింక్ పెట్టవద్దని డిమాండ్ చేశారు. కొత్త రుణాల విషయంలో బ్యాంకర్లు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ, ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన రైతులకు రెండు లక్షల రుణమాఫీని అమలు చేసి, కొత్త రుణాల మంజూరు విషయంలో సంబంధిత బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

# కార్మికుల పక్షాన ఎల్లప్పుడూ...ఏఐటీయూసీ యూనియన్

## -లాభాల వాటా మా గణతే

**సూర్య, సెంటినరీ కాలనీ**



కార్మికుల పక్షాన ఎల్లప్పుడూ.. .ఏఐటీయూసీ యూనియన్ ఉంటుందని యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ సారయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవి రావు, సెంట్రల్ సెక్రటరీ జూపాక రామ్ చందర్ అన్నారు. ఏ ఎల్ పి ఫిట్ సెక్రటరీ గంగాధర్ ఆధ్వర్యంలో ఆర్జీ-3 బ్రాంచ్ సెక్రటరీ ఎమ్మార్సీ రెడ్డి అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఏఎల్పి గని కార్మికులను ఉద్దేశించి సారయ్య వారు మాట్లాడుతూ లాభాల వాటా విషయంలో కొన్ని సంఘాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. లాభాల వాటలో 33 శాతం ఇప్పించామని చెప్పారు. కోల్ ఇండియాలో మాట్లాడి పి.ఎల్.ఆర్ బోనస్ రూ.93,750 ఇప్పించామని చెప్పారు. ఎన్నడూ లేని విధంగా అసంఘటిత కార్మికులకు రూ.5000 ఇప్పించామని చెప్పారు. కొన్ని సంఘాలు చేసే అసత్య ప్రచారాలు నమ్మవద్దని ఎప్పుడూ ఎల్లవేళలా కార్మికుల పక్షాన ఉండేది ఏఐటీయూసీ అని అన్నారు.ఈ మీటింగ్ లో ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ కే. సమ్మయ్య,కుమార్,కిరణ్, ఏ ఎల్ పి మైన్ కమిటీ ఫిట్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# మహనీయుల అడుగు జాడల్లో నడుద్దాం

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య - కథలాపూర్**



మహనీయుల అడుగు జాడల్లో నడవాలని, వారి ఆశయ సాధనకు కృషి చేద్దామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళ వారం మండలంలోని తుర్తి గ్రామంలో వీర పాండ్య కట్ట బ్రహ్మన్న విగ్రహావిష్కరణ చేసిన ఆనంతరం మాట్లాడారు.18 వ శతాబ్దంలో బ్రిటిష్ వారితో పోరాడిన గొప్ప యోధుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కొలకాని శేఖర్, గంగా భూమయ్య, కాంగ్రెస్ నాయకులు నాగరాజు,అజీమ్, జవ్వాజి రవి,మండలోజి నరేష్ చారి, హరిప్రసాద్, వెలిచాల సత్యనారాయణ, కల్లెడ గంగాధర్, ధనంజయ రెడ్డి తదితరులు ఉన్నారు.

# యువత అప్రమత్తంగా ఉండాలి

**సూర్య గొల్లపల్లి**



రాబోవు రోజుల్లో దేశంలో అధికారం ఎండమావి అని భావిస్తున్న కొన్ని పార్టీలు భారత దేశంలో అరాచకం సృష్టించి తద్వారా రాజకీయ లబ్ధి పొందాలని భావిస్తున్నాయని యువత అప్రమత్తంగా ఉండాలని బిజెపి సీనియర్ నాయకులు మాజీ అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం పేర్కొన్నారు. గొల్లపల్లి మండలంలోని ఇబ్రాజ్ పల్లి గ్రామం లో మంగళవారం బీజేపీ నూతన సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఇంతకుముందే ప్రపంచంలోనే అత్యధిక సాధారణ సభ్యులు గల అతిపెద్ద రాజకీయ పార్టీగా గుర్తింపు పొందిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇన్చార్జ్ బైరం నారాయణ, పార్టీ సీనియర్ నాయకులు బైరం రాజన్న, బత్తుల శ్రీనివాస్, సిద్దుల రాజేశం, నల్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# పట్టుబట్టి ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు

**సూర్య పెగడపల్లి**



కష్టపడి పట్టుబట్టి చదివి రెండు ప్రభుత్వ ఉద్యోగాల అర్హుడైన తడగొండ నరేష్ ప్రతిభ కనబరిచాడు. మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన తడగొండ రాజయ్య- రాజ మల్లవ్వ దంపతులకు రెండో కుమారుడైన నరేష్ ఎస్సీ కేటగిరిలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జోన్ 32 ర్యాంక్, డీఎస్సీ, ఎస్జీటీ, జిల్లా 18వ ర్యాంక్, ఎస్సీ కేటగిరీలో ప్రథమ స్థానంలో నిలిచాడు. కూలి నాలి చేసుకొని నిరుపేద కుటుంబంలో కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు తమ కొడుకు సాధించినందుకు తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవు. గ్రామంలోని పలువురు నాయకులు నరేష్ అభినందించారు.

# ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య -కోరుట్ల**



పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం లో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా తీరొక్క బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో అలరించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, మాతాజీలు, ఆచర్జీలు, పాఠశాల కార్యదర్శి వనపర్తి చంద్ర మోహన్,కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, ప్రధానాచార్యులు గోపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కానిస్టేబుల్ కుమారుడికి ఆర్థిక సహాయం

**సూర్యమల్యాల.**



మల్యాల పోలీస్ స్టేషన్లో పనిచేసిన డబ్ల్యూ పిసి 901 తంగళ్ళపల్లి వేదశ్రీ అనే మహిళా కానిస్టేబుల్ గత కొన్ని నెల క్రితం మల్యాల లో ద్విచక్ర వాహనం నుండి కిందపడి మరణించగా ఆమె కుమారుడికి తమ వంతు ఆర్థిక సహాయం అందించాలనే ఆలోచనతో మల్యాల సర్కిల్లోని , పెగడపల్లి కొడిమ్యాల మల్యాల పోలీస్ స్టేషన్ ల సిబ్బంది తో పాటు జగిత్యాల జిల్లా మహిళా కానిస్టేబుళ్లు, వేదశ్రీ బ్యాచ్ మెంట్ కలిసి 2 లక్షల34 వేల రూపాయలు వేదశ్రీ కుమారుడైన అకుల్ విద్యా రామన్ పేరు పై పోస్ట్ ఆఫీస్ లో జమ చేసిన ఫిక్స్ డిపాజిట్ పేపర్ ను తన సంరక్షకులైన తంగళ్ళపల్లి సుశీల భర్త మురళి లకు మల్యాల పోలీస్ స్టేషన్లో మంగళవారం మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ అందజేశారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ రుద్ర కృష్ణ కుమార్, మల్లారెడ్డి , అహమ్మద్ పాషా, భాస్కర్, నరేష్, జ్యోతి,సంఘవి లత వనిత పాల్గొన్నారు.

# గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని కోల్వాయి గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌడ సంఘం అధ్యక్షులుగా గాజర్ల రామచంద్రం గౌడ్, ఉపాధ్యక్షులుగా మోతుకురి తిరుపతి ని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన గౌడ సంఘం అధ్యక్షులు రామచంద్రం గౌడ్ మాట్లాడుతూ బీర్పూర్ మండలంలోని అతిపెద్ద గౌడ సంఘం కోల్వాయి అని గౌడ సంఘం ఉన్నతికి అభివృద్ధికి కృషి చేస్తానాని గౌడ కులస్తుల ఐక్యతకు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లడానికి కృషి చేస్తామని తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన కొలువై గౌడ సంఘం కులస్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



# సరస్వతి విద్యాలయంలో బతుకమ్మ వేడుకలు

**సూర్య ముత్తారం**

ముత్తారం మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యాలయంలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నేటి నుండి పాఠశాలలకు దసరా సెలవులు ఉండటంతో ముందస్తుగా శ్రీ సరస్వతి విద్యాలయంలో విద్యార్థినిలు, ఉపాధ్యాయునిలు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ పాటలతో తెలంగాణ సంప్రదాయ ముత్యాలు చేస్తూ బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాపెల్లి అశోక్, ప్రధానోపాధ్యాయులు గాదెనవేని రమేష్, అధ్యాప కులు నరేందర్, సతీష్, రాజు, మంజుల, మధులత, లత, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# అత్యాచారయత్నం కేసులో జైలు శిక్ష

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలోని తిరుమల్ నగర్ కు చెందిన ఒక వివాహిత మహిళపై అత్యాచారయత్నానికి పాల్పడిన వరంగల్ కొత్తవాడకు చెందిన బొద్దుల కిరణ్ కు న్యాయస్థానం మంగళవారం రెండున్నర సంవత్సరాల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధించింది. వివరాల్లోకి వెళితే 2020 ఫిబ్రవరి 2వ తేదీన తిరుమల్ నగర్ కు చెందిన బాధిత మహిళ భర్త, చిన్న కొడుకు ఇంట్లో లేని సమయంలో వరుసకు మరిది అయిన బొద్దుల కిరణ్ అత్యాచార యత్నానికి పాల్పడగా, అతడి నుంచి తప్పించుకునే ప్రయత్నంలో బ్రొటనవేలు కొరకడం, ఎడమ చెవి కి రక్త గాయం కావడంతో ఆమె స్థానిక వన్ టౌన్ పోలీసులను ఆశ్రయించింది. అప్పుడు ఇక్కడ ఇన్స్పెక్టర్ గా ఉన్న ఎ.మహేందర్ సెక్షన్ 376, రెడ్ విత్ 511 ఐపీసీ సెక్షన్ ల ప్రకారం కేసు నమోదు చేయగా ఇన్స్పెక్టర్ పర్స రమేష్ దర్యాప్తు చేసి పూర్తి నివేదికను కోర్టులో దాఖలు చేశారు. కోర్టు లైజన్ ఆఫీసర్ హెడ్ కానిస్టేబుల్ కొత్తకొండ శంకర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జ్యోతి రెడ్డి, అడిషనల్ జిల్లా, సెషన్స్ కోర్టు సాక్షులను విచారించి నేరం రుజువు కావడం జరిగింది. దీంతో గోదావరిఖని అడిషనల్ జిల్లా సెషన్ కోర్టు న్యాయమూర్తి టి.శ్రీనివాస్ నిందితునికి రెండున్నర సంవత్సరాల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధించారు. ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడేలా చేయడంలో కృషిచేసిన ప్రస్తుత గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏ.ఇంద్రసేనారెడ్డి, కోర్టు డ్యూటీ ఆఫీసర్ శంకర్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, పెద్దపల్లి డిసిపి చేతన, గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అభినందించారు

# దుర్గాదేవి నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలి

## - ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్

**సూర్య గంభీరావుపేట**

దుర్గాదేవి శరన్నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. గంభీరావుపేట మండల కేంద్రంలో మంగళవారం రోజున నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దుర్గాదేవి ప్రతిష్ట నుండి నిమజ్జనం వరకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.డీజే లకు అనుమతి ఎవరైనా డీజే లు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివకుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ-2 డివిజన్ లో బొగ్గు ఉత్పత్తి 5.30 లక్షల టన్నులు

## -జీఎం ఎల్.వి.సూర్యనారాయణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ లో 2024-25 వ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ మాసానికి సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత ఓవర్ బర్డెన్ వెలికితీత మరియు రవాణా వివరాలను తెలియ జేస్తూ ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో 2024-25 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ మాసానికి సంబంధించి లక్ష్యాలలో 9 లక్షల టన్నులకు గాను 5,30,075 టన్నులతో 59 శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను, అలాగే 2024-25 వ ఆర్థిక సంవత్సరంలో 6 నెలల కాలంలో 36,11,300 టన్నులకు గాను 39,34,486 టన్నులతో 109 శాతంలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగిందని తెలిపారు.




ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యాలలో 32,44,000 క్యూబిక్ మీటర్లకు గాను 15,30,212 క్యూబిక్ మీటర్లతో 47 శాతంగా సాధించినట్లు ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ తెలిపారు. అధిక వర్షాల కారణంగా ఓవర్ బర్డన్ తొలగింపులో వెనుకబడిన రాబోయే రోజుల్లో ఏరియాకు కేటాయించిన లక్ష్యాలు సాధించడానికి అన్ని ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఆర్జీ-2 ఏరియాను అన్ని రంగాల్లో ముందుంచడానికి, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడానికి అధికారులు, ఉద్యోగులు మరియు యూనియన్ నాయకులు సహకరించాలని వారు కోరారు. అలాగే 2023-24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో వాటాను ఉద్యోగులకు ఇచ్చేందుకు యజమాన్యం ప్రకటించడం జరిగిందని ఉద్యోగులతో పాటు ఒప్పంద ఉద్యోగులకు 5 వేల రూపాయలు చెల్లించడానికి ఏరియాల వారీగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో అఫిషియేటింగ్ ఎస్ఓటు జీఎం సంతోష్ కుమార్, డిజిఎం (పర్సనల్) %ట% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డివై.ఎస్ఇ (ఐఈ) రాజన్న, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి-

### - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం లో అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వయోవృద్ధులు తెలియజేసిన సమస్యలలో జిల్లా యంత్రాంగం పరిధిలోని సమస్యలను సంపూర్ణంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, ఇతర సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని వయో వృద్ధులను గుర్తించి వారికి ఐడి కార్డులు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వృద్ధులు తమ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం పనితీరు పట్ల ఏదైనా సలహాలు ఉంటే తెలియజేయాలని, వాటిని సానుకూల దృక్పథంతో తీసుకొని పాటించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వయో వృద్ధులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని, నలుగురితో స్నేహ పూర్వకంగా ఉండాలని, వీలైనంత వరకు తమ పనులు తామే చేసుకోవాలని నవ్వుతూ ఉండాలని కలెక్టర్ కోరారు. సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.అంతకుముందు జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ద్వారా గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల వివరాలను, వృద్ధులకు చట్టాలపై సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు వివరించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు చట్టాలలో చేయవలసిన మార్పులపై, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తమ అభిప్రాయాలను సభా దృష్టికి తీసుకొని వచ్చారు.అనంతరం వయో వృద్ధులను జిల్లా కలెక్టర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, వయోవృద్ధులు, వయో వృద్ధుల ఆశ్రమాలు నిర్వహించు నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల తోడ్పాటు లభించినప్పుడే మనం ఆశించిన ఫలితాలు సాధించగలం

### - మున్సిపల్ కమిషనర్ వసత్ అలీ బేగ్

**సూర్య సిరిసిల్ల టౌన్**

దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి స్వచ్ఛత హి సేవలో భాగంగా సిరిసిల్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జంక్షన్ నుంచి బతుకమ్మ ఘాట్ వరకు స్వచ్ఛత ర్యాలీ నిర్వహించడం జరిగింది.తదనంతరం బతుకమ్మ ఘాట్లో కౌన్సిల్ సభ్యులు,కమిషనర్ సమక్షంలో స్వచ్ఛత శ్రమదానంలో భాగంగా బతుకమ్మ ఘాట్ క్లీన్ చేయడం జరిగింది.దాంట్లో భాగంగానే పురపాలక సంఘ కార్యాలయ సిబ్బంది,రిసోర్స్ పర్సన్స్ తో స్వచ్ఛత మానవహారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ లాంటి కార్యక్రమాలు ఎన్ని చేసినప్పటికీ ప్రజల నుంచి పూర్తిస్థాయిలో తోడ్పాటు లభించినప్పుడే మనం ఆశించిన ఫలితాలు వస్తాయని కమర్షియల్ ప్రాంతాల్లో,రెసిడెన్షియల్ ప్రాంతాల్లో రోడ్ల పైన చెత్త వేయడం మానేసి చెత్తను తడిపొడి,హానికారక వ్యర్థలుగా వేరుచేసి చెత్త బండికి ఇచ్చినప్పుడు మన చుట్టుప్రక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం అవుతాయన్నారు.ఈ కార్యక్రమం లో కౌన్సిల్ సభ్యులు గెంట్యాల శ్రీనివాస్,స్థానిక వార్డు కౌన్సిలర్ వెల్దండి దేవదాస్,మున్సిపల్ సిబ్బంది,మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.




## పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పలు పాఠశాలల్లో ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.విద్యార్థుల ఆటపాటలతో ఆహుతులను ఆకట్టుకున్నాయి.సిరిసిల్ల పట్టణంలో మహర్షి హై స్కూల్ లో ఘనంగా ముందస్తు బతుకమ్మ పండుగను నిర్వహించడం జరిగింది. ఈ బతుకమ్మ పండుగ ఉత్సవాల్లో ప్రిన్సిపల్ బూర శ్వేత,25 ఉపాధ్యాయునిలు,దాదాపు 150 ప్రైమరీ,హై స్కూల్ అమ్మాయిలు ఉత్సాహంగా వేడుకలలో పాల్గొని బతుకమ్మ పాటలకు చక్కగా నృత్యాలు చేయడం జరిగింది. స్థానిక అశోక్ నగర్ లోని వివేకానంద విధ్యాని కేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ,దసరా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దిడ్డి శ్రీనివాస్,ప్రిన్సిపాల్ బుచ్చారావు,మహేందర్ రెడ్డి,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేత నీలం మధుకు సత్కారం

**సూర్య వేములవాడ**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన యువ నాయకుడు నీలం మధు ముదిరాజ్ ను వేములవాడ ముదిరాజ్ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. మంగళవారం ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చిన నీలం మధు పట్టణంలోని ముదిరాజ్ సంఘం నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు మధును శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. రాజకీయ రంగంలో మధు లాంటి ప్రజా నాయకులు గొప్ప పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. తదనంతరం మధు మాట్లాడుతూ రాజన్న దైవ దర్శనానికి వచ్చిన తనను ముదిరాజ్ కుల బంధవులు ఘనంగా సన్మానించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో ముదిరాజ్ కులస్తుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. ముదిరాజులు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు చిక్కుడు మల్లేశం,యువ నాయకులు కర్ణల అనిల్ కుమార్,పిల్లి సిధార్థ (చంటి ),రేగుల శ్రీధర్,బోడిగే నర్సయ్య,బోడిగే శేఖర్, బోడిగే కనకయ్య,లిక్కిడి జితేందర్,ఉప్పుల కిషన్,బోడిగే జనార్ధన్, గోనెలా ప్రభాకర్,పోలు నగేష్,బోడిగే రాజు,బోడిగే దివ్యకాంత్ లతో పాటు పెద్ద ఎత్తున ముదిరాజ్ యువకులు పాల్గొన్నారు.

## శరవేగంగా 'ఐ20 టీవీ బతుకమ్మ పాట' చిత్రీకరణ

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి దేవాలయంలో 'ఐ 20 ఛానెల్ లో పప్పి హీరో డైరెక్షన్లో బతుకమ్మ పాట చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. మంగళవారం పలు ప్రాంతాలలో ఉయ్యాలో ఉయ్యాలో బతుకమ్మ ఉయ్యాలో అనే బతుకమ్మ పాటను చిత్రీకరించారు. ఈ పాటలో నటీనటులు నాగలక్ష్మి, రాధిక, శ్రీవల్లి, సిరిలు నటిస్తున్నారు. ఈ పాటకు డిఓపిగా చందు తన బృందంతో చిత్రీకరిస్తున్నారు. గతంలో ఐ20 ఛానల్ లో వచ్చిన పాటలను యూట్యూబ్లో బ్లాక్ బస్టర్ చేసిన యూజర్స్, ప్రేక్షకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ బతుకమ్మ పాటను కూడా అందరూ ఆదరించి బ్లాక్ బస్టర్ హిట్ చేయాలని ఛానల్ ఎండీ మహమ్మద్ రఫిక్ కోరారు.

## పాఠశాలల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య గంభీరావుపేట**



ప్రభుత్వం దసరా సెలవులు ఇవ్వడంతో సోమవారం రోజున మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ముందస్తుగా విద్యార్థినీ విద్యార్థులు తీరొక్క రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు బతుకమ్మ పాటలతో ఆటలాడి బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నారాయణలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని నారాయణ పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణంలోని నారాయణ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్తమ వేషాధారణలతో పాఠశాలకు చేరుకొని తిరొక్కపూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలో జిఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం చైతన్య రావు,ఆర్ఐ సత్యం రావు,ప్రిన్సిపాల్ జీమోల్,ఏ.మహేష్,ఏవో రాజేశం,విపి సుమన,రజిత, తదితరులు పాల్గొన్నారు

## నల్ల పోచమ్మ గుడికి విరాళాలు

**సూర్య బోయినపల్లి**



బోయిని పల్లి మండలం విలాసాగర్ గ్రామం నల్ల పోచమ్మ గుడికి కీర్తిశేషులు రామంచ హనుమన్ విజయలక్ష్మి ఒక లక్ష రూపాయలు గుడి నిర్మాణం కోసం విరాళాలుగా అందజేశారు. ఇంకెవరైనా దాతలు ఉంటే విగ్రహాలు ప్రతిష్టాపన కోసం విరాళాల రూపకంగా ఇవ్వగలరని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కెకె మహేందర్ రెడ్డితో కలిసి సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం హైదరాబాదులోని మంత్రి స్వగృహంలో తుమ్మలను కలుసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూప తిరుపతిరెడ్డి మంత్రిని శాలువాతో సన్మానించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం, డైరెక్టర్ ఖాజా మొయినుద్దీన్, డైరెక్టర్లు, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కాముని వనిత నలిని కాంత్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ టొని తదితరులు వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

## తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక జిల్లా కార్యవర్గం ఎన్నిక

**సూర్య కరీంనగర్ టౌన్**

తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికల సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఆర్బి వి ఆర్ ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షునిగా పంచ సుదర్శన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా చింతల శ్రీనివాస్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన సుదర్శన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ రెడ్డిల సంక్షేమం కోసం రెడ్డిల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని వీలైనంత త్వరగా రెడ్డి కార్పొరేషన్ విధి విధానాలు ప్రకటించి అధ్యక్షుని ఎన్నిక జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని ప్రతి రెడ్డి బిడ్డకు 24 గంటలు అందుబాటులో ఉండి అహర్నిశలు రెడ్డిల సంక్షేమానికై కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులను రాష్ట్ర నాయకత్వం మరియు జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన రెడ్డి బంధువులందరూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంది.తిరుపతిరెడ్డి రాష్ట్ర సహా అధ్యక్షులు బొంపల్లి రాఘవరెడ్డి మరియు రాష్ట్ర నాయకులు బండ గోపాల్ రెడ్డి, రేకులపల్లి రవీందర్ రెడ్డి, నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి, ఎలిమినేటి సుమన్ రెడ్డి తో పాటు జిల్లా నాయకులు వివిధ మండలాల రెడ్డి సంఘం నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# మంత్రుల పర్యటనలు ప్రజలకు ఉపయోగంగా ఉండాలి

- హైడ్రాను మొదటిగా స్వాగతించింది బీఆర్ఎస్
- హైకోర్టు చివాట్లు పెట్టిన కాంగ్రెస్ కు బుద్ధి రావడం లేదు
- మీడియా సమావేశంలో జీవి రామకృష్ణారావు

**సూర్య మానకొండూర్ :**



అభివృద్ధి పనులకు కాకుండా కేటీఆర్,హరీష్ రావు,బీఆర్ఎస్ పార్టీని తిట్టడానికి మానకొండూరుకు మంత్రులు సితక్క, పొన్నం ప్రభాకర్ గౌడ్, వచ్చినట్టుగా ఉందని కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు అన్నారు. మానకొండూరు మండల కేంద్రంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. మంత్రుల పర్యటన ప్రజలకు ఉపయోగపడేది ఏం లేదని, వారు వచ్చిన పర్యటన అభివృద్ధికి సంబంధించినదని కానీ మొత్తం హైడ్రా మీద మూసి నది మీదనే మాట్లాడారని తెలిపారు. హైడ్రాను మొదటిసారిగా స్వాగతించింది బిఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు. హైకోర్టు చివాట్లు పెట్టిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి రావడం లేదన్నారు. పేదల ఇండ్లు కూల్చివేసే విషయంలో పేదల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. మంత్రి కొండా సురేఖ పై సోషల్ మీడియాలో వైరల్ చేసిన వారిపై కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని, కానీ దానికి బిఆర్ఎస్ పార్టీని బదనం చేయొద్దని సూచించారు, నిన్న మహిళా పాఠశాలలో జరిగిన సభలో అనేక సమస్యలు ఉన్నాయని,కానీ వాటిపై ఒక్క మాట కూడా మాట్లాడలేదని అన్నారు,ఇద్దరు మంత్రులు వచ్చినా స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గం సమస్యలపై ఒక్క రిప్రజెంటేషన్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కెసిఆర్ ,కేటీఆర్ ,బిఆర్ఎస్ పార్టీని తిట్టడానికి హైదరాబాదు నుండి మానకొండూరు వచ్చినట్టు ఉందని ఎద్దేవా చేశారు,ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్, నాయకులు రామంచ గోపాల్ రెడ్డి, శాతరాజ్ యాదగిరి, పిట్టల మధు దండ బోయిన శేఖర్, మల్లయ్య, కొట్టే రఘు, నెల్లి శంకర్ తదితరులు, పాల్గొన్నారు.

## దీప్తి లైఫ్‌స్టైల్ స్టూడియోలో బతుకమ్మ వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



దీప్తి లైఫ్‌స్టైల్ స్టూడియో, కరీంనగర్ వారు ఒక సంతోషకరమైన కార్యక్రమాన్ని ప్రాచుర్యం పొందే శక్తివంతమైన, ఉత్సాహపూరిత వాతావరణంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం శాంప్రదాయ దీపప్రజ్వలనతో ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంజీవని ఆసుపత్రి నుండి ప్రసిద్ధ గైనకాలజిస్టు విజయలక్ష్మి ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ సాంప్రదాయ నృత్యాలలో పాల్గొని, సాంస్కృతిక రాగాలతో అద్భుతంగా కదలుతూ, ఐక్యత, ఉత్సాహం పంచారు. రంగు రంగుల పూల అలంకరణలు, నృత్యకారుల శక్తితో తెలంగాణ సాంస్కృతిక చైతన్యం వెలుగొందింది. డైటీషియన్ దీప్తి ఈ కార్యక్రమాన్ని క్రమబద్ధంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. ఆరోగ్యం మరియు శ్రేయస్సును ప్రోత్సహించే ఆమె అభిరుచి ఈ వేడుకలో మొత్తం కనిపించింది. దీప్తి లైఫ్‌స్టైల్ స్టూడియో సభ్యులందరూ ఉత్సాహంతో పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘన విజయవంతం చేశారు.

## పతకాలు సాధించిన స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**సూర్య కరీంనగర్ జిల్లా**



జాతీయ స్థాయి మరియు రాష్ట్ర స్థాయి U-14&16 జూడో, అథ్లెటిక్స్ కాంపిటీషన్స్ లో జాతీయ స్థాయి లో 2 రజత పతకాలు, రాష్ట్ర స్థాయి లో 2 రజత పతకాలు స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు సాధించినారు. చెన్నై (తమిళనాడు) జరిగినాటు వంటి జాతీయ స్థాయి జూడో కాంపిటీషన్స్ లో రేవతి రెడ్డి ,అంకిత నాయక్ సిల్వర్ పతకాలు సాధించారు. ఉస్మానియా యూనివర్సిటీలో జరిగినటువంటి అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు కే జాహ్నవి , కే రేవతి రెడ్డి రాష్ట్ర స్థాయిలో రజత పథకాలు సాధించారు. వీరిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు. ఈ నెలలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని జిల్లాకి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి వీ శ్రీనివాస్ గౌడ్ మరియు అథ్లెటిక్ కోచ్ డి పవన్ జూడో కోచ్, బి సాయిరాం యాదవ్, ఖేలో ఇండియా సెంటర్ జూడో కోచ్ కే శ్యాం, ఇతర కోచ్‌లు పాల్గొన్నారు.

## అన్నారం గౌడ సంఘం అధ్యక్షుడిగా మార్క శ్రీనివాస్

**సూర్య మానకొండూర్**



మానకొండూరు మండలం అన్నారం గౌడ సంఘం అధ్యక్షుడి పదవి కాలం ముగిసింది కాగా మంగళవారం గౌడ సంఘం అధ్యక్షుడిగా మార్క శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులుగా బత్తిని తిరుపతి గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మార్క శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన గౌడ సంఘం సభ్యులకు కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అధ్యక్ష పదవి కాలంలో గౌడ సంఘం అభివృద్ధికి కార్యవర్గ సభ్యులతో కలిసికట్టుగా కృషిచేసి సంఘాన్ని అభివృద్ధికి కృషి చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.

## శ్రీక్రిష్ణవేణి హైస్కూల్లో బతుకమ్మ వేడుకలు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని శ్రీక్రిష్ణవేణి హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో విధ్యార్థులు రకరకాల పువ్వులతో బతుకమ్మ ను తయారు చేసి ఆట పాటలతో సందడి చేశారు. ఈ సంధర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను, సంస్కృతి సంప్రదాయల గురించి విధ్యార్థులకు తెలియజేశారు. దసరా ఉత్సవాలు అంతటా ఉంటాయి బతుకమ్మ మాత్రం తెలంగాణ ఆడ బిడ్డలకు ప్రత్యేకం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పద్మాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయలు సాంబరాజ్, మేడి శంభయ్య గౌడ్ ఉపాధ్యాయ ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## ఘనంగా కొత్త జైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య మానకొండూర్**



పేదల పెన్నిధి మైత్రి గ్రూప్స్ ఆఫ్ చైర్మన్ కొత్త జైపాల్ రెడ్డి 47వ జన్మదిన వేడుకలు మానకొండూరు మండల కేంద్రంలో మంగళవారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో విద్యార్థుల సమక్షంలో ఖాదెరగూడెం మాజీ సర్పంచ్ సాయవేణి రాజు యాదవ్ ఆధ్వర్యంలో కొత్త జైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. చిన్నారుల మధ్య కేక్ కోసి పండ్లు,పుస్తకాలు,పెన్సిళ్లు విద్యార్థులకు అందజేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త జయపాల్ రెడ్డి సేవ మార్గంలో జైపాల్ అన్న రెడ్డి మిత్రమండలి తరపున పేదలకు సేవ చేయడంలో ఎప్పుడు ముందు వరుసలో ఉంటామని వారు ఈ సందర్భంగా తెలిపారు. జైపాల్ రెడ్డి నిత్యం ప్రజల మధ్య ఉంటూ పేదలకు వెన్నుదన్నుగా నిలుస్తు, పార్టీలు, కులమతాలకు అతీతంగా సేవ మార్గంలో ముందున్న గొప్ప వ్యక్తి జైపాల్ రెడ్డి అన్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు నిండు నూరేళ్ళ,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని వేడుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ వేడుకల్లో సామంతుల శ్రీనివాస్, ఎండి రహమత్ అలీ, చంద్రమౌళి,బుర్ర లక్షయ్య, ఎరుకల కుమార్, రాజు,సురేష్,సాగర్,గణేష్, అభిలాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



బతుకమ్మ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం హుజురాబాద్ పట్టణంలో పలు విద్యాసంస్థల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు సంతోషాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. బుధవారం నుండి పాఠశాలలకు దసరా సెలవులు కావడంతో మంగళవారం వివిధ పాఠశాలల్లో విద్యార్థినిలు, మహిళా ఉపాధ్యాయులు కొత్త బట్టలు ధరించి బతకమ్మలను పేర్చి పాఠశాల ఆవరణలో బతుకమ్మలను పెట్టి సంతోషాల మధ్య వేడుకలు జరుపుకున్నారు. బతుకమ్మ..... బతుకమ్మ.... ఉయ్యాలో....అంటూ పాటలు పాడుతూ లయబద్ధంగా చేతులతో చప్పట్లు కొడుతూ ఆడారు. మరి కొంత మంది కోలాటం ఆడారు. ప్రతి పాఠశాలలో విద్యార్థినిలు కొత్త బట్టలు ధరించి రావడంతో పండుగ వాతావరణ నెలకొంది.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛత హి సేవా

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలు కరీంనగర్ యందు ఎన్ఎస్‌ఎస్ ఆద్వర్యంలో గత నెల సెప్టెంబర్ 17 వ తేదిన ప్రారంభమై రేపు అక్టోబర్ 2 వ తేది మహాత్మా గాంధీ జయంతితో ముగియనున్న "స్వచ్ఛత హి సేవా" కార్యక్రమం యొక్క ముగింపు సందర్భంగా విద్యార్థినుల చేత స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల అర్పించి విద్యార్థినుల చేత స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించి,మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినులు తమ తరగతి గదులను, పరిసరాలను పరిశుభ్రం చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఎల్. కనకయ్య మాట్లాడుతూ మనం ముందు చదువుకునే మన కళాశాలను,మనం నివసించే గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే మన దేశం కూడా పరిశుభ్రంగా ఉంటుందని,పరిశుభ్రత అనేది మొదట మన నుండే ప్రారంభం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. వెంకటరాజురెడ్డి ,కళాశాల లెక్చరర్స్ పాల్గొన్నారు.

## గంజాయి,మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు మంగళవారం గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణ పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో కరీంనగర్ జిల్లా డిస్టిక్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ డిఎస్పీ ఎస్. ఉపేందర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలను పోషిస్తూ ఉన్నత చదువులు, ఉన్నత ఉద్యోగాలు ఆశిస్తూ ఉన్నారని, విద్యార్థులు వారి ఆశలను, అడియాశలు చేయవద్దని అన్నారు. అనంతరం ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఎం. కృష్ణమూర్తి మాట్లాడుతూ సమాజంలో పేరు ప్రతిష్టలు సంపాదించిన సినీ ప్రముఖులు గంజాయి కి అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం జూన్ 26న ఇంటర్నేషనల్ డే అగైనెస్ట్ డ్రగ్ నిర్వహిస్తామని, విద్యార్థులకు ఎవరి మీదనైనా డ్రగ్స్ తీసుకుంటున్నారని అనుమానం వస్తే 8712671111 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన విద్యార్థుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల నుండి విద్యార్థిని రక్షించినచో ఒక కుటుంబంను బాగు చేసినట్లు అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ఈశ్వరయ్య మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్, డాక్టర్ యోగేష్ పుండలిక్, ఎం. పరుశరాం లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బి. రమేష్ అధ్యక్షతన ఎన్ ఎస్ ఎస్ విభాగంతో పాటు ఉమెన్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు కళాశాల విద్యార్థినిలు, అధ్యాపకురాలు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. ఆటపాటలతో ఆడారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగిస్తూ కళాశాల విద్యార్థులు చేపట్టిన కార్యక్రమాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఓదేలు కుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్ రాజేంద్ర%శీ%, ఎన్ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, ఎల్ రవీందర్, డాక్టర్ ఈ రవి, ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ డాక్టర్ శ్యామల, స్టాఫ్ సెక్రెటరీ డాక్టర్ గణేష్, డాక్టర్ మాధవి, ఉమా కిరణ్, రాజ్ కుమార్, కిరణ్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి, సుష్మ, మమత, రవి ప్రకాష్, శ్రీనివాస్, అరుణ్ కుమార్, సాయి,విద్యార్థినీ విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

## తీరొక్క పువ్వులతో జరిగే పండుగే బతుకమ్మ

**సూర్య కొత్తపల్లి**



తీరక్క పువ్వులతో జరిగే పండుగ బతుకమ్మ పండుగ అని కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్ ప్రముఖ సామాజిక సేవకులు అనుమల్ల చంద్రమౌళి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కొత్తపెల్లి పట్టణ ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# భారతదేశంలో కుటుంబ వ్యవస్థ చాలా గొప్పది

## - జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు

సూర్య జగిత్యాల ప్రతినిధి




మనదేశంలో కుటుంబ వ్యవస్థ చాలా గొప్పదని కుటుంబంలోని సభ్యులందరూ తమ కుటుంబంలోని పెద్దలను జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం లో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంబించారు. మొదటగా జిల్లా సంక్షేమ అధికారి తల్లి దండ్రుల వయో వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం గురించి వివరించారు. చట్టం నియమావళి యొక్క ప్రాధాన్యతను వివరించారు. కన్సీలెషన్ అధికారి హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ మెంటేనేన్స్ ట్రిబ్యునల్ కి వచ్చిన పోషణ పిర్యాదులను ఆర్ డి వో పరిష్క.రిస్తున్నరన్నారు. మెంటేనేన్స్ ట్రిబ్యునల్ తీర్పుల అమలు లో పోలీసులు చొరవ చూపాలని అన్నారు. అదనపు వైద్యాకారి వృద్ధులు తమ ఆరోగ్యం కొరకు మంచి పోషక ఆహారం తీసుకోవాలని వ్యాయమం చేయాలన్నా రు. తల్లి దండ్రులను నిర్లక్ష్యం చేసినవారి పై తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ రాంబాబు మాట్లాడుతూ భారత దేశం లో కుటుంబ వ్యవస్థ ఎంతో గొప్పదని, పుట్టుక - చావు మధ్యలో ఎన్నో పర్యవసానాలు చోటు చేసుకున్తున్నయన్నారు . వృద్ధ తల్లి దండ్రులు తమ పిల్లల పై ప్రేమ నమ్మకం అతిగా ఉండటంతో ఆస్తిని పిల్లల పేరు మీద పట్టా చేస్తున్నారని, తరవాత పిల్లలు తల్లి దండ్రులను నిర్లక్షం చేస్తున్నారన్నారు. కొందరు కొడుకులు తమ ఆస్తిని తమ పిల్లల లేదా భార్యల పేరు మీద విక్రయ పత్రం ద్వార పట్టా చేస్తున్నారు. పోషణ పిర్యాదులు రావడానికి కారణాలను సోదించి వాటిని ముందుగ నివారణ చర్యలు తీసుకోవాలన్నారు . వృద్దులకంటే యువకులే అనారోగ్యంగా ఉంటున్నరన్నారు. శాస్త్ర శాంకేతిక అభివృద్ధి వలన మానవులు సోమరిపోతులుగా అవుతున్నరన్నారు.తల్లిదండ్రులు వయోవృద్ధుల చట్టం అమలు కోసం పోలీస్ శాఖతో సమన్వయ సమావేశం నిర్వహిస్తామని తెలియజేసారు. జిల్లాలో విస్తృత సేవలు అందించిన వృద్ధులను సన్మానించారు ఆటల పోటీల విజేతలకు బహుమతిలు అందజేసారు . కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువల జ్యోతి, కన్సీలెషన్ అధికారి హరి అశోక్ , అదనపు జిల్లా వైద్య అధికారి శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి నరేష్ వయోవృద్ధులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ చాటిన కేరళ మోడల్ విద్యార్థులు

సూర్య, ఇల్లంతకుంట



కేరళ మోడల్ హైస్కూల్ లో చదుతున్న విద్యార్థులకు విద్యతోపాటు, క్రీడారంగానికి కూడా ప్రాధాన్యత ఇవ్వడంతో రాష్ట్ర స్థాయి పోటీలో రాణిస్తున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ కుమార్ అన్నారు.సోమవారం బోయినిపల్లి మండలం కురిక్యాల లో నిర్వహించిన అండర్-17సైకిల్ పోలో రాష్ట్ర స్థాయి క్రీడల్లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి తృతీయ బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. రాష్ట్ర స్థాయి సైకిల్ పోలో పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాలలో మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల అభిరుచికనుగుణంగా వారిని ఆయ రంగాల్లో నిష్ణాతులైన శిక్షకులచే శిక్షణ ఇస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామన్నారు. నిత్య శిక్షణతో ఆయా రంగంలో వారిని ప్రోత్సహించడంతో అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా రాణించి పేరు ప్రఖ్యాతలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయుడు నిరంజన్, అధ్యాపకులు బిన్సీ, నరేష్ రెడ్డి, బాలకృష్ణ, ఘనీ, బిజూ, ఏబిన్, రాజేందర్, మహేందర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడుని కలిసిన మండల అధ్యక్షుడు టోనీ

సూర్య తంగళ్లపల్లి



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మర్యాద పూర్వకంగా గాంధీ భవన్‌లో కలిసిన తంగళ్ళపల్లి మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ జె (టోనీ ).ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించాలని కోరుతూ తన బయోడాటా,పార్టీకి అందించిన సేవలు,కార్యక్రమాల వివరాలను వివరించానని తన పేరును పరిశీలించాలని కోరానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ఛైర్మన్ నేరెళ్ళ నర్సింగం గౌడ్,డైరెక్టర్ లు పొన్నాల పరశురాములు, ఆరేపల్లి బాలు, గుగ్గిళ్ళ రాములు,కాంగ్రేస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్,విక్కీ తదితరులు పాల్గొన్నారు.

## అర్జి-1 జిడికె 11ఇంక్లైన్ గనిలో ఏఐటీయుసి గేట్ మీటింగ్

సూర్య 8 ఇంక్లైన్ కాలనీ

అర్జి-1 జిడికె 11ఇంక్లైన్ గని పై గేట్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది దీనిలో భాగంగా ఏఐటీయుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య దీపావళి బోనస్ కామ్రేడ్ 1962లో SCWU AITUC అధ్యక్షులు సిపిఐ ఎంపీ విఠల్ రావు పోరాట ఫలితం నేటికి కార్మికులు అనుభవిస్తున్నారు అని దినిని త్యాగల బోనస్ అని కూడా పిలుస్తారు అని కార్మికులకు చెప్పడం జరిగింది ఇంకా లాభాల వాటా ఏఐటీయుసి సాధించిన హక్కు అని చెప్పడం జరిగింది కొన్ని సంగాలు లాభాల వాటా విషయంలో కార్మికులను అయోమయానికి చేస్తున్నారు అని దానికి సంబంధించి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం మనము సాధించిన లాభాల మనకు సింగరేణి సంస్థ దగ్గర్నుంచి వచ్చిన 10% నుంచి 33% దాకా పూర్తి విషయాలు కార్మికులకు తెలియజేశారు గవర్నమెంటు దగ్గర్నుంచి మన సింగరేణి సంస్థకి రావలసిన డబ్బులు వెంటనే చెల్లించాలి అని అన్నారు ఇంకా మొన్న జరిగిన ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్ల గౌడ్ బ్రాంచి కార్యదర్శి అరెల్లి పోషం ఫిట్ సెక్రటరి మోదుల సంపత్ కార్యకర్తలు కార్మికులు అధిక సంఖ్యలో హాజరు అయ్యారు.

## పరిశ్రమల బందుకు నిర్ణయించిన యజమానుల సంఘం

సూర్య తంగళ్లపల్లి



టెక్స్ టైల్ పార్కులో పరిశ్రమల యజమానుల సంఘం అధ్యక్షుడు అన్నల్దాస్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యజమానులు మాట్లాడుతూ గత కొన్ని నెలల నుండి తీవ్రమైన మాంధ్యమున్నప్పటికీ సంక్షోభాన్ని ఎదుర్కొని గత రెండు నెలల నుండి పరిశ్రమలు నడిపిస్తున్నామని ఇంకనూ పరిశ్రమలు నడపలేక ఉన్నామని టెక్స్ టైల్ పార్కులోని పరిశ్రమలు తేదీ 06-10-24 బందు చేయాలని నిర్ణయించుకున్నామని,ఇట్టి నిర్ణయాన్ని కార్మిక సోదరులందరూ అర్థం చేసుకొని మాకు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు వేముల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అంకారపు కిరణ్ కుమార్,క్యాషియర్ యేల్లె లక్ష్మీనారాయణ,జాయింట్ సెక్రెటరీ కట్టెకోల శివశంకర్ యజమానులు పాల్గొన్నారు.

## ఘనంగా వయోవృద్ధుల దినోత్సవం

సూర్య గంభీరావుపేట




అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్స వాన్ని మండల కేంద్రం లోని మా అనాధ అభాగ్యుల వృద్ధాశ్రమంలో నిర్వాహకులు మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్స య్య గౌడ్ ఘనంగా నిర్వహించారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులందరిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. వారు మాట్లాడుతూ వృద్ధులందరికీ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బుడిబుడి అడుగులతో తప్పటడుగులు వేయకుండా తడబడి పడకుండా నడక నేర్పిన తల్లిదండ్రులను వారు నడవలేని స్థితిలో వదిలి వేస్తే పడకకె పరిమితమై దుర్భల జీవితాలను గడుపుతూ జీవచ్ఛవంలో బ్రతుకుతున్న వారు ఎందరో ఉన్నారని అన్నారు. అలాంటి అభాగ్య వృద్ధులకు బ్రతుకు భరోసా కల్పించి మేమున్నామని ధైర్యాన్ని నింపడానికి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం జరుపుకుంటున్నాము.ఇలాంటి అభాగ్య అనాధ వృద్ధులకు అండగా ఉండి వారి అంతిమ శ్వాసలో కూడా ఆనందానికి లోటు లేకుండా అన్ని సేవలు అందిస్తూ మా అనాధ వృద్ధాశ్రమమును గత 18 సంవత్సరాల నుండి స్వచ్ఛందంగా నడుపుతున్నమని,కారణాలు ఎంత బలమైనవి అయినా కన్న వారిని దూరం చేసుకోవడం మన జన్మకు పరిహారంలేని పాపంగా మారుతుంది. వారి శ్రమతో తమ కన్న ఎత్తుగా పెంచితే ఉన్న ఆస్తిని ఊడ్చి ఉన్నతంగా ఎదిగించితే వారికి తోడు నీడ అవసరమైన వృద్ధాప్యంలో ఒంటరిగా వదిలివేయడం మన జన్మ మూర?త్వమని అన్నారు. ఒడిని ఉయ్యాల చేసి రక్తమంతా ధారబోసి వారి సత్తువంత ఉడికిపోయేలా పెంచితే కాటికి దగ్గరైన వృద్ధులను ఒంటరి చేయకూడదన్నారు.

## డిఎస్సీ ఫలితాల్లో మొదటి ర్యాంకు సాధించిన అక్తర్ పాషా

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ పట్టణంలోని ఎంజేపి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న అక్తర్ పాషా 82.6 మార్కులు సాధించి డీఎస్సీ ఫలితాల్లో మొదటి ర్యాంకు సాధించాడు. కాగా ఈయన చెల్పూర్ గ్రామానికి చెందిన యువకుడు. పాషా ర్యాంక్ సాధించడం పట్ల పలువురు విద్యాభిమానులు అభినందించారు.

## ఎఈవోల సమస్యలను పరిష్కరించాలి

సూర్య - కథలాపూర్



డిజిటల్ పంట పొలాల సర్వేలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మంగళవారం నల్ల బ్యాడ్జిలతో విధులకు హాజరై నిరసన తెలిపారు. డిజిటల్ సర్వే ప్రతి రైతు పంట పొలాలకు వెళ్ళి ఫోటో తీసి అప్లోడ్ చేయడం చాల ఇబ్బందితో కూడిన పని అని, ఇదే సర్వే వేరే రాష్ట్రాలు ప్రయివేట్ ఏజెన్సీలకు ఇచ్చి విజయవంతం అయ్యారని అన్నారు. మన రాష్ట్రంలో ఎ ఈ వో లతో చేయమనడం, ఇప్పటికే 49 పనులను గత కొంత కాలంగా చేస్తు ఒత్తిడికి గురవుతున్నమని ఆన్నారు. ప్రభుత్వం మా సమస్యలను సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా ఎ ఈ వో లు శేఖర్, హరీశ్, మౌనిక, సుష్మా, సంధ్య తదితరులు ఉన్నారు.

## గంభీరావుపేటలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### - సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎల్లారెడ్డి

సూర్య గంభీరావుపేట



గంభీరావుపేట మండలంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం రోజునమండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల శాఖ సభ నిర్వహించారు. గ్రామశాఖ కార్యదర్శిగా బోయన్న గారి ఎల్లయ్యను ఎన్నుకున్నారు.ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా నాయకుడు ఎల్లారెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో నెలకున్న సమస్యలను చర్చించారు. మండల కేంద్రంలో వడ్లు కొనుగోలు కేంద్రానికి పది ఎకరాల స్థలాన్ని కేటాయించాలన్నారు. రైతులకు హమాలి కార్మికులకు గిట్టుబాటు ధర కేటాయించాలి. కూరగాయల మార్కెట్ భవనాన్ని వెంటనే నిర్మించాలి. గంభీరావుపేట లింగన్నపేట మానేరు వాగు పై ఉన్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు తొందరగా ప్రారంభించాలని, కార్మికుల సమస్యలు బీడీ వర్కర్ సమస్యలు , వెంటనే పరిష్కరించాలని కార్మికుల భవనానికి రెండు గుంటల స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండెల్లి కళ్యాణ్ కుమార్ దేవయ్య సంతోష్ దేవరాజ్ ఎల్లయ్య శంకర్ రామచంద్రన్ సిద్దిరాములు లక్ష్మణ్ అశోక్ రాజు పాల్గొన్నారు.

## వాణి నికేతన్ హై స్కూల్‌లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

సూర్య,ఇల్లంతకుంట



మండల కేంద్రంలోని వాణి నికేతన్ హై స్కూల్, పొత్తురు వివేకానంద, వల్లంపట్ల, గాలిపల్లి, పెద్ద లింగాపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు మంగళవారంఘనంగా నిర్వహించారు. వివిధ రకాలైన పూలతో బతుకమ్మలను పాఠశాల ఆవరణలో పేర్చారు.విద్యార్థులు ఇళ్ల వద్ద నుండి తీసుకోవచ్చి బతుకమ్మలతో పాటు ఉపాధ్యాయినీలు పేర్చిన బతుకమ్మలను అందంగా అలంకరించిన ముగ్గులోపెట్టారు.బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా గడిపారు. విద్యార్థుల కోలాటం. దాండియా నృత్యాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు సాంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించాలనే లక్ష్యంతో కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం గ్రామ సమీపంలోని బతుకమ్మ తిప్ప వద్ద నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ తూముకుంట శ్రీనిధి.శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయనీలు సుమంగళి, శోభ,రేఖ,కళ్యాణి,లావణ్య,మహాలక్ష్మి, సునంద,మౌనిక,రేణుక,ఉష,పద్మ, శాంత,జలజ,స్వాతి, షమీమా లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుటుంబానికి పరామర్శ

సూర్య, సెంటినరీ కాలనీ



మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ తండ్రి బర్ల శంకర్ ఇటీవల మృతి చెందగా రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.